




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 1 సంచిక : 314 పేజీలు :8 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : ఒంగోలు | గురువారం 16 జూలై 2026 | వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :314 PAGES :8 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : ONGOLE | THU 16 JULY 2026 | PRICE : 1/- RS

Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


## ముద్రగడ పాడె మోసిన జగన్



మాజీ మంత్రి, కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం భౌతిక కాయానికి వైసీపీ అధినేత జగన్ నివాళులర్పించారు. ముద్రగడ కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పిన జగన్, కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ముద్రగడ పార్థివ దేహానికి రాజకీయ ప్రముఖులు, ప్రజలు, అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చి నివాళులర్పిస్తున్నారు. కాసేపటి క్రితం ముద్రగడ అంత్యక్రియలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ముద్రగడ పాడెను జగన్, వైసీపీ కీలక నేత బొత్స సత్యనారాయణ మోశారు.




ఏపీసోడ్ - 3

### అయ్యవారి భాగోతాలు

- ☑ ప్రైవేట్ వ్యక్తుల జోక్యం
- ☑ ప్రభుత్వ ఉద్యోగులను పక్కన పెట్టడం
- ☑ ప్రైవేట్ సిబ్బందితో విధులు నిర్వహణ
- ☑ ప్రజలకు అనవసర వేధింపులు
- ☑ అధిక ఫీజులు వసూలు ఆరోపణలు
- ☑ సున్నితమైన రికార్డుల భద్రతపై నిర్లక్ష్యం
- ☑ బయోమెట్రిక్ ప్రక్రియలపై సందేహాలు
- ☑ అక్రమ సూచనలు – ఎవరి ప్రయోజనం?

వివరాలు 2లో..

ఆ సబ్ రిజిస్ట్రార్ రూటే సెపరేటు.. ఏపీసోడ్ - 2

# ఇక్కడ నేనే రూల్...

## ప్రభుత్వ కార్యాలయంలో ప్రైవేట్ వ్యక్తుల జోక్యం..?

ప్రభుత్వ ఉద్యోగులను పక్కన బెట్టి ప్రైవేట్ సిబ్బందితో విధులు | రిజిస్ట్రేషన్ కోసం వచ్చిలకు ప్రజలకు వేధింపుల ఆరోపణలు | సున్నితమైన ప్రభుత్వ రికార్డులు, బయోమెట్రిక్ ప్రక్రియలపై ప్రశ్నలు | "ఇక్కడ నేనే రూల్" అన్నట్టు వ్యవహరిస్తున్నారనే విమర్శలు | స్వతంత్ర విచారణకు ప్రజలు, బాధితుల డిమాండ్

### అయ్యవారి భాగోతాలు చిట్టా..

వరుసగా విత్ ఎవిడెన్స్ తో పెన్ పవర్ పాఠకుల కోసం చదువుతూనే ఉండండి పెన్ పవర్..



## ఒకరోజు 'మావిగన్', ఇంకోరోజు 'బెంతాహై'..

### జగన్‌పై మంత్రి లోకేశ్ సెటైర్లు

- జగన్ రోజుకో మాట మార్చుతారంటూ విమర్శలు
- రాయలసీమ అభివృద్ధికి జగన్ ఒక క్యాన్సర్ గడ్డలా మారారని వ్యాఖ్యలు
- వైసీపీ ఒక హిట్ అండ్ రన్ పార్టీ అంటూ తీవ్ర ఆరోపణలు
- పరిశ్రమలను బెదిరించి, యువతకు ఉద్యోగాలు ఇవ్వకుండా మోసం చేశారని ఆగ్రహం

పెన్ పవర్ డెస్క్:వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి రోజుకో మాట, పూటకో వేషం వేస్తుంటారని, ఒకరోజు 'మావిగన్' అంటే, మరోరోజు 'బెంతాహై' అంటారని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో తాము చట్టప్రకారం పాలన చేస్తుంటే, లా అండ్ ఆర్డర్‌ను చేతుల్లోకి తీసుకోవాలని చూస్తే ఎవరినీ వదిలిపెట్టబోమని హెచ్చరించారు. కడప జిల్లా జమ్మలమడుగు

- మిగతా 2లో

అది రాష్ట్ర ద్రోహం, దేశ ద్రోహంతో సమానం:

# సీఎం చంద్రబాబు





- మూడేళ్లలో 36 సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తామని సీఎం చంద్రబాబు ప్రకటన
- రూ. 35 వేల కోట్ల బడ్జెట్‌తో పనులు చేపడతామని వెల్లడి
- రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్టును మార్చి 2027 నాటికి పూర్తి చేస్తామని స్పష్టం
- గత ఐదేళ్లలో ప్రాజెక్టుల నిర్వహణ పూర్తిగా విఫలమైందని విమర్శలు
- కేఎల్ రావు జయంతి, పట్టిసీమ జలహారతి కార్యక్రమంలో కీలక హామీలు

- మిగతా 2లో

### విమర్శలే కాదు.. మోసాన్ని మ్యూజియంలో పెడతా

"వెలిగోండ ప్రాజెక్టు పనులు పూర్తికాకుండానే, సొరంగంలో యంత్ర ఇరుక్కుపోయిన విషయాన్ని దాచిపెట్టి, ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తున్నట్లు బోర్డు పెట్టి నాటకాలాడారు. ప్రజలను ఇంత దారుణంగా మోసం చేస్తారా? వారి మోసానికి ప్రతీకమైన ఆ ప్రారంభోత్సవ బోర్డును మ్యూజయంలో పెట్టి, ప్రజలకు శాశ్వతంగా గుర్తుండేలా చేస్తాను.

2019-24 మధ్య కాలంలో ప్రాజెక్టుల నిర్వహణ పూర్తిగా విఫలమైందని, గేట్లకు కనీస నిర్వహణ కూడా చేయలేదని ఆరోపించారు. కాంట్రా క్టర్ల కు బిల్లులు చెల్లించకపోవడంతో పనులు నిలిచిపోయాయని పేర్కొన్నారు.




### 36 ప్రాజెక్టులు, 3 సంవత్సరాలు

రాబోయే మూడేళ్లలో రాష్ట్రంలోని 36 కీలక సాగునీటి ప్రాజెక్టులను రూ.35 వేల కోట్ల వ్యయంతో పూర్తి చేస్తాం

| | |
|---|---|
| పోలవరం ప్రాజెక్టు | – 2027 మార్చి నాటికి పూర్తి |
| వెలిగోండ ప్రాజెక్టు (తొలదశ) | – 2025 సెప్టెంబర్ 1న ప్రారంభం |
| గుంటూరు ఛానల్ ఆధునికీకరణ | – 2026 జూన్ నాటికి పూర్తి |
| చింతలపూడి ఎత్తిపోతల | – 2026 ఆగస్టు కల్లా పూర్తి |
| వరికపూడిశెల ప్రాజెక్టు | – 2027 జూన్ నాటికి పూర్తి |

### మహనీయుల స్ఫూర్తితో ముందుకు



డా. కేఎల్ రావు | సర్ ఆర్థర్ కాటన్ | శివరామకృష్ణయ్య | నందమూరి తారకరామారావు

ధవళేశ్వరం, తుంగభద్ర బ్యారేజీల గేట్ల మరమ్మతులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టామని తెలిపారు. వాతావరణ మార్పుల నేపథ్యంలో నీటిని పొదుపుగా వినియోగించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.



### చంద్రబాబు సానుభూతిపరులు

## సిండికేట్‌గా ఏర్పడి రైతులను దోచుకుంటున్నారు

- భీమవరంలో ఆక్వా రైతులతో జగన్ ముఖాముఖి
- ఫీడ్, సీడ్ రేట్లను చంద్రబాబు మనుషులే ఫైనల్ చేస్తారని విమర్శ
- చంద్రబాబు ప్రతి అడుగు మోసమేనని మండిపాటు

పెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలో ఆక్వా రంగం సమస్యల సుడిగుండంలో ఉందని, ఆక్వా రైతులు దీనావస్థలో ఉన్నారని వైసీపీ అధినేత జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. భీమవరంలో ఆక్వా రైతులతో ముఖాముఖి సమావేశం నిర్వహించిన జగన్... ఇష్టానుసారం ఫీడ్ ధరలు పెంచుకుంటూ పోతున్నారని ఆరోపించారు. ధరల పెరుగుదలకు హేతుబద్ధత ఉండాలని, ఒక్క పంటకు కూడా గిట్టుబాటు ధర లేదని విమర్శించారు. దున్నపోతు

- మిగతా 2లో



## అమరావతి 2.0 మాస్టర్ ప్లాన్...

## సింగపూర్ ప్రతినిధులతో సీఎం చంద్రబాబు సమీక్ష

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ ఆర్థిక ప్రగతికి చోదక శక్తిగా, ప్రపంచ స్థాయి నగరంగా అమరావతిని తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని నలుమూలల నుంచి ప్రజలు వచ్చి నివసించేలా రాజధాని ఇంటిగ్రేటెడ్ మాస్టర్ ప్లాన్ ఉండాలని ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. అమరావతి 2.0 ఇంటిగ్రేటెడ్ మాస్టర్ ప్లాన్, ల్యాండ్ పూలింగ్ స్కీమ్ పనుల పురోగతిపై ఆయన ఉన్నతాధికారులు, సింగపూర్ ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు

- మిగతా 2లో

## క్రిప్టోపై ఆ వార్తలు అవాస్తవం.. కేంద్రం క్లారిటీ



పెన్ పవర్ డెస్క్:క్రిప్టో కరెన్సీని నియంత్రించే అంశంపై ఆలోచించాల్సిందిగా ఆర్‌బీఐ, సెబీలను ఆర్థిక మంత్రిత్వ శాఖ సూచించినట్లు సామా జిక మాధ్యమాల్లో జరుగుతున్న

- మిగతా 2లో

## ఎడిటర్ వ్యూ

# జగన్ 'ఇలా.. ఇలా..' : చంద్రబాబు మరోలా!

రాజకీయ నేతలకు తమ మాటే ఒక ఆయుధం. బాడీ లాంగ్వేజ్ (వ్యవహారశైలి/ఆహార్యం) ప్రజలను కనెక్ట్ చేసే బలమైన వారధి. వేదికపైకి రాగానే చేసే చిన్న సైగ, పదే పదే పలికే ఒక పదబంధం, లేదా ఒక ప్రత్యేకమైన శైలి ఆ నాయకుడికి ప్రజల్లో ఒక ప్రత్యేక బ్రాండ్ ఇమేజ్‌ను క్రియేట్ చేస్తాయి. తాజాగా భీమవరం సభలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తనదైన ట్రేడ్ మార్క్ శైలిలో అక్వా రైతుల సమస్యలను ఎలుగెత్తి చాటారు. అక్వా రైతుల సమస్యలను తెలుసుకునేందుకు పశ్చిమగోదావరి జిల్లాలో పర్యటించిన జగన్ ప్రభుత్వం చెప్పిన విధంగా ఫీడ్, సీడ్ ధరలు తగ్గలేదని నిరూపించేందుకు రైతులతో 'ఇలా.. ఇలా.. ఇలా..' చేతులు ఊపండని జగన్ చెప్పించారు. ఈ సన్నివేశం అందరినీ ఆకట్టుకుంది. ఈ క్రమంలో తెలుగు రాష్ట్రాల్లో నేతలు ఒక్కొక్కరిది ఒక్కోస్టైల్ అంటూ చర్చ జరుగుతోంది.

**జగన్మోహన్ రెడ్డి : పదే పదే.. గట్టిగా..**

మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ప్రసంగాల్లో ఒక లయ ఉంటుంది. ప్రభుత్వాన్ని విమర్శించేటప్పుడు ఒక పదాన్ని రెండు మూడు సార్లు నొక్కి చెప్పడం ఆయన అలవాటు. "ఇలా.. ఇలా.. ఇలా..", "గట్టిగా చేతులు ఊపండి" అంటూ కార్యకర్తలను ఉత్సాహపరచడం, సభలో జోష్ నింపడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య. తన ప్రసంగాల్లో భావోద్వేగాలను పండించడంలో, ప్రత్యర్థులపై విమర్శనాస్త్రాలను గుప్పించడంలో జగన్ తనకంటూ ఒక ప్రత్యేకమైన శైలిని ఏర్పరచుకున్నారని చెబుతుంటారు.

**చంద్రబాబు స్టైల్ విక్టరీ**

ఇక ముఖ్యమంత్రి చంద్రబాబు తనదైన హుందాతనంతో ప్రజలకు అభివాదం చేస్తుంటారు. వేదికపై ఎక్కగానే రెండు వేళ్లతో 'విక్టరీ సింబల్' చూపడం ఆయన ట్రేడ్ మార్క్. ఇది కేవలం ఒక సైగ మాత్రమే కాదు, కార్యకర్తల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపే ఒక సంకేతం. దశాబ్దాల రాజకీయ ప్రస్థానంలో చంద్రబాబును చూడగానే అభిమానులు సైతం విక్టరీ సింబల్ చూపుతుంటారు. తెలుగు నేలపై మరే నేతకు ఇటువంటి అభివాదం ఉండదు. చంద్రబాబు మాదిరిగానే టీడీపీ నాయకులు, కార్యకర్తలు సైతం విక్టరీ సింబల్ తోనే అభివాదాలు చేస్తుంటారు.

**వైఎస్ రాజశేఖరరెడ్డి : కుయ్.. కుయ్..**

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి మాట తీరులో ఉండే నేర్పు, ప్రజలకు అర్థమయ్యే సరళత అద్భుతం. ఆయన ప్రసంగాలంటేనే ఒక భరోసా. ఉదాహరణకు, 108 అంబులెన్స్ సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఆయన చెప్పిన "కుయ్.. కుయ్.. కుయ్.. అంటూ అంబులెన్స్ వస్తుంది" అనే మాట ఇప్పటికీ అందరికీ గుర్తే. సంక్లిష్టమైన పథకాలను కూడా సామాన్యుడికి అర్థమయ్యేలా, తన మాటలతో వారి మనసు గెలుచుకోవడం వైఎస్సార్‌కే చెల్లిందని ఆయన అభిమానులు చెబుతుంటారు.

**కేసీఆర్: యాసలో ఆత్మగౌరవం**

తెలంగాణకు చెందిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఉపన్యాస శైలిని ఎవరూ అనుకరించలేరు. తెలంగాణ యాసను, సంస్కృతిని తన మాటల్లో జోడించి, ప్రజల్లో ఆత్మగౌరవాన్ని రగిల్చడం ఆయన ప్రత్యేకత. చమత్కారాలు, వ్యంగ్యాస్త్రాలు, పురాణ గాథలు, ఉర్దూ, తెలుగు పదాల మిశ్రమంతో ఆయన చేసే ప్రసంగాలు సభికులను కట్టిపడేస్తాయి. "ఏం జరగాలి?", "ఏం కావాలి?" అని ఆయన పలికే తీరులో ఒక రకమైన ఆవేశం, వాదన కనిపిస్తుంది.

**రేవంత్ రెడ్డి: దూకుడు.. ఆవేశం**

ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగాల్లో దూకుడు కనిపిస్తుంది. ఆయన మాటల్లో ఆవేశం, వాస్తవాలను ఎత్తిచూపే ధైర్యం ఉంటాయి. ప్రత్యర్థులను అడ్రస్ చేసే విధానం, ప్రజల సమస్యలపై స్పందించే తీరులో ఒక రకమైన 'కౌంటర్' ఫ్లోలో అవుతుంటారు. ప్రజలతో నేరుగా కనెక్ట్ అయ్యేందుకు ఆయన వాడే భాష, ఉపయోగిస్తున్న బాడీ లాంగ్వేజ్ ఆయనకు యువతలో ఒక ప్రత్యేక క్రేజ్‌ను తెచ్చిపెట్టాయి.

నాయకుల వ్యవహారశైలి గమనిస్తే బహిరంగ సభలు లేదా సమావేశాల్లో నాయకుడు చెప్పే అంశం ఎంత ముఖ్యమో, దాన్ని ప్రజల్లోకి ఎలా తీసుకెళ్తున్నారనేది అంతకంటే ముఖ్యమని అంటున్నారు. తమదైన హావభావాలు, ట్రేడ్ మార్క్ మాటలతో ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసుకోవడం మన నేతల నైజం అంటున్నారు.

# క్రిప్టోపై ఆ వార్తలు అవాస్తవం.. కేంద్రం క్లారిటీ

- మొదటి పేజి తరువాయి

ప్రచారాన్ని కేంద్రం ఖండిం చింది. అవన్నీ అవాస్తవాలని కొట్టిపారేసింది. అలాంటి ప్రతిపాదనలేవీ లేవని స్పష్టం చేసింది. ఈ మేరకు పీఐబీ ఫ్యాక్ట్ చెక్ విభాగం ఎక్స్ వేదికగా స్పందించింది. క్రిప్టో కరెన్సీపై ఆర్థిక మంత్రిత్వ శాఖ నుంచి ఎలాంటి ఆదేశాలు జారీకాలేదని కేంద్రం పేర్కొంది. క్రిప్టోను ఒక చట్టబద్ధమైన ఆస్తిగా పరిగణించడం లేదని స్పష్టం చేసింది. ఇలాంటి వదంతులను నమ్మొద్దని తెలిపింది. విశ్వసనీయం సమాచారం కోసం అధికారిక వెబ్‌సైట్‌లనే సందర్శించాలని సూచించింది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా తప్పుడు కథనాలు వ్యాప్తి జరిగినప్పుడు వెంటనే కేంద్రం దృష్టికి తీసుకురావాలని కోరింది. ఇందుకు o91 8799711259 నంబర్‌కు కాల్ చేసి తెలియజేయాలని లేదంటే factcheck@pib.gov.in మెయిల్ చేయాలని సూచించింది.

## ఆ సబ్ రిజిస్ట్రార్ రూటే సెపరేటు... ఎపిసోడ్ -2

# ఇక్కడ నేనే రూల్...

- భీమడోలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై వివాదం..
- ప్రైవేట్ సిబ్బందితో విధులు, ప్రజలకు ఇబ్బందుల ఆరోపణలు
- ప్రభుత్వ కార్యాలయంలో ప్రైవేట్ వ్యక్తుల జోక్యం..?
- ప్రభుత్వ ఉద్యోగులను పక్కనబెట్టి ప్రైవేట్ సిబ్బందితో విధులు
- రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన ప్రజలకు వేధింపుల ఆరోపణలు
- సున్నితమైన ప్రభుత్వ రికార్డులు, బయోమెట్రిక్ ప్రక్రియలపై ప్రశ్నలు
- 'ఇక్కడ నేనే రూల్' అన్నట్లుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు
- స్వతంత్ర విచారణకు ప్రజలు, బాధితుల డిమాండ్

**ఏలూరు జిల్లా భీమడోలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ప్రభుత్వ ఉద్యోగుల స్థానంలో ప్రైవేట్ వ్యక్తులతో ప్రభుత్వ విధులు నిర్వహింపజేస్తున్నారనే ఆరోపణలు తీవ్ర చర్చకు దారితీశాయి. ప్రజలకు రిజిస్ట్రేషన్ సేవలు అందించాల్సిన కార్యాలయంలో ప్రైవేట్ వ్యక్తుల ప్రమేయం, వినియోగదారుల పట్ల అనుచిత ప్రవర్తన, ప్రభుత్వ రికార్డుల నిర్వహణపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ ఆరోపణలపై సంబంధిత ఉన్నతాధికారులు స్వతంత్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని స్థానికులు, బాధితులు కోరుతున్నారు.**

**ఎడిటర్ పెన్ పవర్ , ఏలూరు జూలై 15 :**

భీమడోలు గ్రామంలోని ప్రభుత్వ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ ఉద్యోగులు విధుల్లో ఉన్నప్పటికీ, వారికి కేటాయించిన బాధ్యతల్లో కొంత భాగాన్ని ప్రైవేట్ వ్యక్తులతో నిర్వహింపజేస్తున్నారనే ఆరోపణలు వెలువడుతున్నాయి. ఈ వ్యవహారం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్‌తో పాటు సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్లు, సబార్డినేట్ సిబ్బంది ప్రభుత్వ ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ, రాణి, సంతోష్, లక్ష్మి అనే ప్రైవేట్ వ్యక్తులు కూడా కార్యాలయ పనుల్లో పాల్గొంటున్నారని ఫిర్యాదుదారులు ఆరోపిస్తున్నారు. రిజిస్ట్రేషన్ కోసం కార్యాలయానికి వచ్చే ప్రజలను అవసరానికి మించి వేచి ఉండేలా చేస్తున్నారని, త్వరగా పూర్తి చేయాల్సిన ప్రక్రియలను ఆలస్యం చేస్తున్నారని బాధితులు చెబుతున్నారు. కొందరితో అనుచితంగా మాట్లాడుతున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.

ముఖ్యంగా, వేలిముద్రలు, బయోమెట్రిక్ ధృవీకరణ, రికార్డుల నిర్వహణ వంటి సున్నితమైన ప్రభుత్వ ప్రక్రియల్లో ప్రైవేట్ వ్యక్తుల ప్రమేయం ఉందని ఫిర్యాదులు రావడం ఆందోళన కలిగిస్తోంది. ఈ అంశంపై ప్రభుత్వ నిబంధనలు పాటిస్తున్నారా లేదా అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అలాగే, ప్రశ్నించిన వారితో "ఎవరికి ఫిర్యాదు చేయాలనుకుంటే వారికి చేయండి", "ఇక్కడ నేనే రూల్" అన్న తరహాలో స్పందిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఈ ఆరోపణలు నిజమైతే అది ప్రభుత్వ సేవల పారదర్శకత, ప్రజా విశ్వాసంపై ప్రభావం చూపే అంశమని పలువురు అభిప్రాయపడుతున్నారు.

**ఎపిసోడ్ -3 లో అయ్యవారి బాగోతాలు చిట్టా... వరుస కథనాలు విత్ ప్రూఫ్ ల తో ... పెన్ పవర్ పాఠకులకోసం**

# అది రాష్ట్ర ద్రోహం, దేశ ద్రోహంతో సమానం

ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం సమీపంలో కృష్ణా–గోదావరి పవిత్ర సంగమం వేదికగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు గత ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును పూర్తిగా నిర్వీర్యం చేయడం రాష్ట్ర ద్రోహం, దేశ ద్రోహంతో సమానమని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. డాక్టర్ కేఎల్ రావు 124వ జయంతి వేళ, పట్టిసీమ నుంచి కృష్ణా డెల్టాకు నీటిని విడుదల చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన 'జలహారతి' కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. గత ఐదేళ్ల పాలనలో సాగునీటి రంగంపై నిర్లక్ష్యం చూపారంటూ గణాంకాలతో సహా ఎండగట్టారు. ఒక వ్యక్తి ప్రాధాన్యతల కోసం రాష్ట్ర ప్రజల భవిష్యత్తును, రైతాంగ ప్రయోజనాలను ఫణంగా పెట్టారని తీవ్రంగా ఆరోపించారు.

**విమర్శలనే కాదు.. వారి మోసాన్ని మ్యూజియంలో పెడతా**

గత ప్రభుత్వ వైఫల్యాలను ఏకరువు పెట్టిన చంద్రబాబు, వారి పాలనలో జరిగిన మోసపూరిత చర్యలను తీవ్రంగా ఖండించారు. "వెలిగొండ ప్రాజెక్టు పనులు పూర్తికాకుండానే, సొరంగంలో యంత్రం ఇరుక్కుపోయిన విషయాన్ని దాచిపెట్టి, ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తున్నట్లు బోర్డు పెట్టి నాటకాలడారు. ప్రజలను ఇంత దారుణంగా మోసం చేస్తారా? వారి మోసానికి ప్రతీక అయిన ఆ ప్రారంభోత్సవ బోర్డును మ్యూజియంలో పెట్టి, ప్రజలకు శాశ్వతంగా గుర్తుండేలా చేస్తాను" అని సంచలన వ్యాఖ్యలు చేశారు. 2019–24 మధ్య కాలంలో ప్రాజెక్టుల గేట్లకు కనీసం గ్రీజు కూడా పూయని దుస్థితి ఉండేదని, పులిచింతల, గుండ్లకమ్మ గేట్లు కొట్టుకుపోయినా పట్టించుకోలేదని విమర్శించారు. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడంతో పనులు చేసేందుకు ఎవరూ ముందుకు రాని దారుణమైన పరిస్థితిని సృష్టించారని మండిపడ్డారు.

తాము ఎంతో కష్టపడి పూర్తి చేసిన పట్టిసీమ ప్రాజెక్టును 'వట్టిసీమ', 'దండగ' అని ఆనాడు ప్రతిపక్షంలో ఉండి విమర్శించిన వారే, అధికారంలోకి వచ్చాక దాని విలువను గుర్తించలేకపోయారని అన్నారు. "నేను ఆ రోజు వారి విమర్శలకు భయపడి ఉంటే, ఈ పదేళ్లలో కృష్ణా డెల్టా పరిస్థితి ఏమై ఉండేదో ఒక్కసారి ఆలోచించండి. పట్టిసీమ ద్వారా గడిచిన పదేళ్లలో 450 టీఎంసీల గోదావరి జలాలను కృష్ణాకు తరలించి 13 లక్షల ఎకరాలను స్థిరీకరించాం" అని చంద్రబాబు స్పష్టం చేశారు.

**36 ప్రాజెక్టులు, 3 సంవత్సరాలు**

విమర్శలకే పరిమితం కాకుండా, రాష్ట్రాన్ని జల సమృద్ధంగా మార్చేందుకు తమ ప్రభుత్వ బృహత్ ప్రణాళికను చంద్రబాబు ఆవిష్కరించారు. రాబోయే మూడేళ్లలో రాష్ట్రంలోని 36 కీలక సాగునీటి ప్రాజెక్టులను రూ.35 వేల కోట్ల వ్యయంతో పూర్తి చేస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా పలు ప్రాజెక్టుల పూర్తికి స్పష్టమైన గడువులను నిర్దేశించారు. "రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును 2027 మార్చి నాటికి పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. ఇప్పటికే 37 సార్లు భౌతికంగా, 37 సార్లు వర్చువల్‌గా సమీక్షలు నిర్వహించాను. పునరావాసంపై ప్రత్యేక దృష్టి సారించి నిర్వాసితులకు న్యాయం చేస్తాం" అని హామీ ఇచ్చారు. తాను 1996లో శంకుస్థాపన చేసిన వెలిగొండ ప్రాజెక్టు తొలిదశను ఈ ఏడాది సెప్టెంబర్ 1న ప్రారంభిస్తామని తెలిపారు. వీటితో పాటు వంశధార–నాగావళి–గోదావరి–కృష్ణా–పెన్నా నదుల అనుసంధానం తన చిరకాల స్వప్నమని, దానిని సాకారం చేసే దిశగా అడుగులు వేస్తామని పునరుద్ఘాటించారు. గుంటూరు ఛానల్ ఆధునికీకరణ, చింతలపూడి ఎత్తిపోతల, వరికపూడిశెల వంటి అనేక ప్రాజెక్టుల పూర్తికి నిర్దిష్ట తేదీలను ప్రకటించి, ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధిని చాటుకున్నారు.

**మహనీయుల స్ఫూర్తితో ముందుకు**

ఈ సందర్భంగా డాక్టర్ కేఎల్ రావు, సర్ ఆర్థర్ కాటన్, శివరామకృష్ణయ్య, నందమూరి తారక రామారావు వంటి మహనీయులు సాగునీటి రంగానికి చేసిన సేవలను చంద్రబాబు స్మరించుకున్నారు. వారి దూరదృష్టి వల్లే ఈరోజు రాష్ట్రం అన్నపూర్ణగా నిలిచిందన్నారు. మంచి పనులు చేసిన వారిని ప్రజలు ఎప్పటికీ గుర్తుపెట్టుకుంటారని,

చెడును ఖండించాల్సిన బాధ్యత కూడా ప్రజలపై ఉందని హితవు పలికారు. తాము అధికారంలోకి వచ్చాక ధవళేశ్వరం, తుంగభద్ర బ్యారేజీల గేట్లను యుద్ధప్రాతిపదికన మార్పించామని, నిర్వహణ లోపాలను సరిదిద్దుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కేఎల్ రావు కుమారుడు విజయరావు కోరిన వైకుంఠపురం బ్యారేజీ నిర్మాణాన్ని కూడా తప్పకుండా చేపడతామని హామీ ఇచ్చారు. వాతావరణ మార్పుల నేపథ్యంలో నీటిని పొదుపుగా వాడుకోవాలని, జల సంరక్షణను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని సీఎం పిలుపునిచ్చారు.

# అమరావతి 2.0 మాస్టర్ ప్లాన్... సింగపూర్ ప్రతినిధులతో సీఎం చంద్రబాబు సమీక్ష

ఈ సమావేశంలో సింగపూర్ ప్రతినిధులు అమరావతి నిర్మాణానికి సంబంధించిన ప్రాజెక్టు పరిధి, అమలు ప్రణాళిక, దశలవారీ కార్యాచరణను ముఖ్యమంత్రికి వివరించారు. ఏరియా ప్లాన్, మౌలిక వసతుల కల్పన, పెట్టుబడి నమూనా వంటి కీలక అంశాలను ప్రాజెక్టులో భాగంగా చేర్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, ఉద్యోగాలు కల్పించడం ద్వారా అమరావతి ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు. అమరావతిని ఆర్థికంగా పరిపుష్టం చేసేలా 'క్రియేటివ్ సిటీ' నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఇన్నర్, ఔటర్ రింగ్ రోడ్ల నిర్మాణంతో అమరావతిని అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దుతున్నామని సీఎం తెలిపారు. ఎల్‌నినోతో ఇబ్బందులు ఎదురైనా, పట్టిసీమ ద్వారా గోదావరి జలాలను కృష్ణా నదికి తరలించడంతో రాజధాని ప్రాంతం జలకళను సంతరించుకుందని గుర్తుచేశారు. గ్లోబల్ బెంచ్‌మార్కింగ్ చేరుకోవడం, రాష్ట్ర ప్రజల తలసరి ఆదాయం గణనీయంగా పెంచడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు వివరించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ బిల్డింగ్ విధానాలను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రి పి.నారాయణ, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేశ్ కుమార్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పోక్సో కేసులో జగిత్యాల కోర్టు సంచలన తీర్పు... ఐదుగురికి జీవిత ఖైదు..

జగిత్యాల జిల్లాలో సంచలనం రేపిన మైనర్ బాలిక గ్యాంగ్ రేప్ కేసులో సంచలన తీర్పునిచ్చింది కోర్టు. 2020లో మెట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఘటనపై బుధవారం ( జులై 15 ) తీర్పు వెల్లడించింది కోర్టు. ఈ కేసుకు సంబంధించి ఐదుగురు నిందితులను దోషులుగా తేల్చిన ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక పోక్సో కోర్టు.. వారికీ జీవిత ఖైదు విధించింది. అంతే కాకుండా.. ఒక్కో దోషికి రూ.20 వేల జరిమానా విధించిన కోర్టు.. బాధిత మైనర్ బాలికకు రూ.12 లక్షల పరిహారం చెల్లించాలని ఆదేశించింది. పటిష్ట ఆధారాలతో పోలీసులు, ప్రాసిక్యూషన్ కేసు నిరూపించడంతో ప్రిన్సిపల్ జిల్లా సెషన్స్ జడ్జి రత్న పద్మావతి కీలక తీర్పు వెల్లడించారు. ఇటీవల షాబాద్ లో పోక్సో కేసు నిందితుడు బెయిల్ పై వచ్చి మారణకాండ సృష్టించి చివరికి తానూ ఆత్మహత్య చేసుకున్న ఘటన కలకలం రేపిన క్రమంలో జగిత్యాల పోక్సో కేసు తీర్పు ప్రాధాన్యత సంతరించుకుంది. పోక్సో కేసు నిందితులకు బెయిల్ మంజూరు చేయకుండా... వీలైనంత త్వరగా కేసు నిరూపించి శిక్ష విధించాలని కోరుతున్నారు జనం.

# ఒకరోజు 'మావిగన్', ఇంకోరోజు 'బెంతాహై'..

- మొదటి పేజి తరువాయి

సమీపంలోని చిన్నకొమెర్లలో దాల్మియా సిమెంట్ ప్లాంట్ విస్తరణ పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జగన్, వైసీపీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.

**రాయలసీమ అభివృద్ధికి క్యాన్సర్ గడ్డ జగన్**

రాయలసీమ అభివృద్ధికి జగన్మోహన్ రెడ్డి ఒక క్యాన్సర్ గడ్డలా మారారని లోకేశ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బ్రాహ్మణి స్టీల్ ప్లాంట్ పేరుతో ప్రత్యక్షంగా 10 వేల ఉద్యోగాలు, పరోక్షంగా లక్ష మందికి ఉపాధి కల్పిస్తామని చెప్పి మోసం చేశారని ఆరోపించారు. "మైనింగ్ లైసెన్స్ తీసుకుని సుమారు 320 ఎకరాల్లో 'రెడ్ గోల్డ్' సంస్థ పేరుతో ఐరన్ ఓర్‌ను తరలించి విక్రయించుకున్నారు. దీనివల్ల గాలి జనార్ధన్ రెడ్డికి, జగన్‌కు ఆదాయం వచ్చింది తప్ప, కడప యువతకు ఒక్క ఉద్యోగం కూడా రాలేదు" అని విమర్శించారు. తాము తెచ్చిన కియా పరిశ్రమ వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా 30 వేల మంది జీవనం సాగిస్తున్నారని, ఇదే ప్రజాప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు.

**పరిశ్రమలను బెదిరించిన గొడ్డలి పార్టీ**

2019 నుంచి 2024 వరకు కియా యాజమాన్యాన్ని గొడ్డలి పార్టీ నేతలు బెదిరించారని లోకేశ్ ఆరోపించారు. దాల్మియా సిమెంట్‌కైతే ఏకంగా ఫ్యాక్టరీ మూసేయాలని నోటీసులు ఇచ్చారని, డబ్బులిస్తేనే ఫ్యాక్టరీ నడుస్తుందని, లేదంటే మూసేయాలనే ధోరణిలో వైసీపీ నేతలు ప్రవర్తించారని అన్నారు. "మేం అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో మూడుసార్లు కడప జిల్లాకు వచ్చాం. జేఎస్‌డబ్ల్యూ స్టీల్ ప్లాంట్ పనులు ప్రారంభించాం, ఇప్పుడు దాల్మియా విస్తరణకు శంకుస్థాపన చేశాం. ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణే మా నినాదం. దేశంలోనే రికార్డు స్థాయిలో రాష్ట్రానికి పరిశ్రమలు తెస్తున్నాం" అని తెలిపారు.

**వైసీపీ ఒక 'హిట్ అండ్ రన్' పార్టీ**

జగన్ రెడ్డి పార్టీకి 'హిట్ అండ్ రన్ పార్టీ' అని పేరు పెట్టవచ్చని లోకేశ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. "జగన్ కాన్వాయ్ వాహనం ఢీకొని ఆ పార్టీ కార్యకర్త సింగయ్య చనిపోతే, శవాన్ని రోడ్డుపై వదిలేసి వెళ్లిపోయారు. నిజాయతీ ఉంటే కోర్టుకు వెళ్లి స్టే ఎందుకు తెచ్చుకున్నారు? సొంత బాబాయ్‌నే హత్య చేస్తే తప్పు కాదు, కార్యకర్త చనిపోతే తప్పు కాదు" అని తీవ్రంగా విమర్శించారు. తమ హయాంలో మత్స్యకారులు చనిపోతే ఒక్కో కుటుంబానికి రూ.10 లక్షలు ఇచ్చామని, కానీ జగన్ పాలనలో 250 మంది మత్స్యకారులు చనిపోతే వారి కుటుంబాలకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

**ఉద్యోగాల కల్పనలో విఫలం**

ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం ఒక్క జాబ్ క్యాలెండర్ కూడా ఇవ్వలేదని, కానీ తాము అధికారంలోకి వచ్చిన 150 రోజుల్లోనే 16,000 డీఎస్సీ పోస్టులు భర్తీ చేశామని లోకేశ్ గుర్తుచేశారు. కానిస్టేబుల్ రిక్రూట్‌మెంట్ పూర్తి చేసి, త్వరలో కొత్త జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని హామీ ఇచ్చారు.

పెట్రోల్, డీజిల్ ధరలపై జగన్ చేస్తున్న విమర్శలను తిప్పికొడుతూ, "జగన్ హయాంలో క్రూడ్ ఆయిల్ ధరలు పెరగకపోయినా పెట్రోల్, డీజిల్ ధరలు రూ.35 పెంచారు. అప్పుడు నోరు మెదపని జగన్ ఇప్పుడు విమర్శించడం విడ్డూరంగా ఉంది. అధికారం పోతే ఒక నీతా?" అని ప్రశ్నించారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దుతామని, గండికోట జలాలను సమర్థంగా వినియోగించుకుంటామని లోకేశ్ స్పష్టం చేశారు.

## చంద్రబాబు సానుభూతిపరులు

# సిండికేట్‌గా ఏర్పడి రైతులను దోచుకుంటున్నారు

- మొదటి పేజి తరువాయి

మీద వాన పడినట్టు ప్రభుత్వం తీరు ఉందని విమర్శించారు. ఆక్వా రంగం ఐదు లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తుందని జగన్ తెలిపారు. చంద్రబాబు సానుభూతిపరులే సిండికేట్‌గా ఏర్పడి రైతులను దోచుకుంటున్నారని ఆరోపించారు. ఫీడ్, సీడ్ రేట్లు చంద్రబాబు మనుషులే ఫైనల్ చేస్తారని, చంద్రబాబు సిండికేట్ రాష్ట్రాన్ని నడిపిస్తోందని ఎద్దేవా చేశారు. ఫీడ్ రేట్లు కేజీకి రూ.14 నుంచి 16కి ఎడాపెడా పెంచేశారని, ముష్టి వేసినట్టు కేజీకి రూ.2 తగ్గిస్తే సరిపోతుందా అని ప్రశ్నించారు. రేట్లు పెంచితే పెంచేస్తారని... రేట్లు తగ్గితే తగ్గించరా అని మండిపడ్డారు. వైసీపీ హయాంలో ఆక్వా రైతుల కోసం 'అప్సడా' ఏర్పాటు చేశామని... సీడ్, ఫీడ్, మార్కెటింగ్‌లో సమస్యలు వస్తే పరిష్కరించామని గుర్తు చేశారు. చంద్రబాబు వచ్చాక 'అప్సడా'ను నిర్వీర్యం చేశారని విమర్శించారు. రొయ్యలకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకున్నామని, రొయ్యలకు మద్దతు ధర తగ్గకుండా మానిటర్ చేశామని తెలిపారు. రైతుకు గిట్టుబాటు ధర తగ్గకూడదని చట్టం చేశామన్నారు.

ఈరోజు కేజీ కౌంట్ రూ.230లు దాటని పరిస్థితి ఉందని చెప్పారు. ఆక్వా రైతులకు తాము 1.50కే యూనిట్ విద్యుత్ అందించామని, ఐదేళ్లలో సబ్సిడీ కింద రూ.3,306 కోట్లు చెల్లించామని గుర్తు చేశారు. చంద్రబాబు ఎగ్గొట్టిన రూ.401 కోట్ల సబ్సిడీ బకాయిలు చెల్లించామన్నారు. చంద్రబాబు ప్రతి అడుగు మోసమని విమర్శించారు. ఆక్వా రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చారా? అని ప్రశ్నించారు.

# స్కూల్ బస్సుల భద్రతపై పోలీసుల నిఘా

### గిద్దలూరులో ఆకస్మిక తనిఖీలు చేపట్టిన డీఎస్పీ నాగరాజు

**గిద్దలూరు పెన్ పవర్ జులై 15**

విద్యార్థుల రవాణాలో భద్రతే పరమావధిగా గిద్దలూరు పోలీసులు కఠిన చర్యలకు ఉపక్రమించారు. పట్టణంలోని వివిధ ప్రైవేటు పాఠశాలలకు చెందిన బస్సుల ఫిట్‌నెస్, భద్రతా ప్రమాణాలను మార్కాపురం డీఎస్పీ నాగరాజు నేతృత్వంలో పోలీసులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. పాఠశాల యాజమాన్యాలు నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని స్పష్టం చేశారు. బస్సుల ఫిట్‌నెస్ ధృవీకరణ పత్రాలు సక్రమంగా ఉండాలని, డ్రైవర్లకు సరైన లైసెన్సులు, అనుభవం తప్పనిసరి అని పేర్కొన్నారు. విద్యార్థుల




ప్రాణాలతో చెలగాటమాడే ఏ ఒక్క బస్సును ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

పెన్ పవర్
MARKAPURAM మార్కాపురం
మార్కాపురం - ప్రకాశం

# పోర్టుల అభివృద్ధే మా లక్ష్యం ప్రైవేటీకరణ కాదు

**-రామాయపట్నం పోర్టుపై వైసీపీ అసత్య ప్రచారాలు**
**-పిపిపి విధానం ద్వారా పారదర్శకంగా, వేగంగా పోర్టు అభివృద్ధి**
**-ఈ డిసెంబర్ నాటికి పోర్టు నిర్మాణం పూర్తి**
**-వైసిపి హయాంలో 50 శాతమే పనులు పూర్తయ్యాయి**
**-అభివృద్ధి కనిపిస్తే... వారికి కడుపు మంట**
**-ఆర్ అండ్ బి శాఖ మంత్రి బి.సి. జనార్ధన్ రెడ్డి విమర్శలు**
**-మంత్రితో కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి**

**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం జూలై 15**

పోర్టుల అభివృద్ధి, పారిశ్రామిక వృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ, యువతకు ఉపాధి కల్పన అనే లక్ష్యాలతో అత్యంత పారదర్శకంగా అమలు చేస్తున్న ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్య విధానం (పిపిపి)పై కొందరు రాజకీయ ప్రయోజనాల కోసం అసత్య ప్రచారం చేయడం అత్యంత దురదృష్టకరమని రాష్ట్ర రహదారులు, భవనాలు, మౌలిక సదుపాయాలు పెట్టుబడుల శాఖ మంత్రి బి.సి. జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు. ప్రత్యేకించి రామాయపట్నం పోర్టును ప్రైవేటుకు అప్పగిస్తున్నారని, ప్రభుత్వ ఆస్తులను విక్రయిస్తున్నారని వైసీపీ చేస్తున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని ఆయన స్పష్టం చేశారు. ప్రజల్లో అపోహలు, భయాందోళనలు సృష్టించడం తప్ప





దీనిలో ఎలాంటి వాస్తవం లేదన్నారు.బుధవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మీడియా సమావేశం నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ పిపిపి అంటే ప్రైవేటీకరణ కాదు, ప్రభుత్వ ఆస్తులు, హక్కులను వదులుకోవడం కాదు. ప్రభుత్వ యాజమాన్యంలో మౌలిక వసతులను మరింత సమర్థవంతంగా, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో, ప్రపంచస్థాయి ప్రమాణాలతో నిర్వహించడం. ఈ విధానంలో పోర్టు యాజమాన్యం, భూమి, సముద్రతీర హక్కులు, భద్రత, విధాన నిర్ణయాలు, టారిఫ్‌లు, చట్టబద్ధ నియంత్రణలు, పర్యావరణ ప్రమాణాలు సహా అన్ని కీలక అధికారాలు పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోనే ఉంటాయి. ప్రైవేట్ భాగస్వామి ప్రభుత్వ నిర్దేశించిన షరతులకు లోబడి నిర్వహణ బాధ్యతలను మాత్రమే నిర్వహిస్తారు. ఒప్పంద నిబంధనలను ఉల్లంఘిస్తే జరిమానాలు విధించే అధికారం, అవసరమైతే ఒప్పందాన్ని రద్దుచేసే పూర్తి హక్కు కూడా ప్రభుత్వానికే ఉంటుంది అని అన్నారు.దేశంలోని విమానాశ్రయాలు, జాతీయ రహదారులు, మెట్రో రైలు వ్యవస్థలు, పారిశ్రామిక పార్కులు, ప్రధాన పోర్టులు సహా అనేక మౌలిక వసతుల ప్రాజెక్టులు పిపిపి విధానంలో విజయవంతంగా కొనసాగుతున్నాయి అని అన్నారు.పోర్టు పరిసర ప్రాంతాల్లో పారిశ్రామిక పార్కులు, లాజిస్టిక్స్ హబ్‌లు, గిడ్డంగులు, కోల్డ్ స్టోరేజ్‌లు, ఎగుమతి కేంద్రాలు అభివృద్ధి చెందుతాయి. స్థానిక యువతకు వేల సంఖ్యలో ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు లభిస్తాయి అని అన్నారు. జగన్ ప్రభుత్వంలో పోర్టు పనులు పూర్తయింది నిర్మాణం 50 శాతమే. కూటమి ప్రభుత్వంలో 30 శాతం పైగా పనులను పూర్తి చేసాం. గత ప్రభుత్వం మధ్యలో వదిలేసిన భూసేకరణ ప్రక్రియను పూర్తి చేశాం అని అన్నారు. పి పి పి విధానంతో



ప్రైవేట్ నిర్వాహకులు 1,500 కోట్ల రూపాయల ముందస్తు ప్రీమియాన్ని రెండు విడతలుగా ప్రభుత్వానికి చెల్లిస్తారు. అదనంగా, వేలంలో కోట్ చేసిన ఆదాయ వాటా ప్రభుత్వానికి లభించడంతో పాటు, 20వ సంవత్సరం నుంచి ప్రతి మూడు సంవత్సరాలకు ఆ వాటా 1 శాతం చొప్పున పెరుగుతూ గరిష్టంగా 25 శాతానికి చేరుతుంది. అలాగే, కనీస హామీ ఆదాయం కింద పోర్టు నిర్వాహకులు ప్రతి ఏడాది కనీసం రూ.10 కోట్ల నుంచి ప్రారంభమై కాలక్రమేణా రూ.150 కోట్ల వరకు ప్రభుత్వానికి తప్పనిసరిగా చెల్లించే విధంగా నిబంధనలు రూపొందించాం అని అన్నారు. రామాయపట్నం పోర్టు ప్రాజెక్టులో రాష్ట్ర మారిటైమ్ బోర్డు అన్ని దశల్లోనూ, మొత్తం 19 బెర్తులపై 12 శాతం నాన్-డైల్యూటబుల్ ఈక్విటీ వాటాను శాశ్వతంగా కొనసాగిస్తుంది. ఎలాంటి పరిస్థితుల్లోనూ ప్రభుత్వ వాటా తగ్గదు. భూమిని ప్రైవేట్ సంస్థకు విక్రయించడం కాకుండా లీజు ప్రాతిపదికన మాత్రమే వినియోగ హక్కులు కల్పిస్తున్నాం అని అన్నారు. గంగవరం పోర్టులో రాష్ట్రానికి ఉన్న 10.4 శాతం వాటాను అదానీ గ్రూప్‌కు విక్రయించింది అప్పటి వైసీపీ ప్రభుత్వమే కాదా? అలాగే 2023లో జె ఎస్ డబ్ల్యూకు రెండు బెర్తులను ఏ ప్రాతిపదికన కేటాయించారు? ఈ ప్రశ్నలకు ముందుగా సమాధానం చెప్పిన తర్వాతే ప్రభుత్వంపై విమర్శలు చేస్తే బాగుంటుంది అని అన్నారు. పి పి పి విధానం వైసీపీకి సమస్య కాదు. రాష్ట్ర అభివృద్ధే అసలు సమస్య. పెట్టుబడులు, పరిశ్రమలు, ఉద్యోగాలు రావడం వారికి ఇష్టం లేదు. ప్రభుత్వ ఆదాయం పెరగడం ఇష్టం లేదు. ప్రతి అభివృద్ధి కార్యక్రమంపై అసత్య ప్రచారం చేయడం, ప్రజలను భయపెట్టడం, పెట్టుబడిదారులను నిరుత్సాహపరచడం వైసీపీ రాజకీయ అజెండాగా మారింది అని అన్నారు.2026 డిసెంబర్ నాటికి రామాయపట్నం పోర్టు నిర్మాణాన్ని పూర్తి చేయడమే తమ లక్ష్యం. పోర్టును ప్రపంచస్థాయి ఆల్-వెదర్, మల్టీ-కార్గో పోర్టుగా అభివృద్ధి చేస్తాం. 2,538.42 ఎకరాల్లో, 19 బెర్తులతో, 138.54 ఎంఎం టిపిఏ సామర్థ్యంతో అభివృద్ధి చెందుతున్న రామాయపట్నం పోర్టు ద్వారా సుమారు రూ.20,000 కోట్ల పెట్టుబడులు, 25 వేల ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు లభిస్తాయి అని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు.

# మంగమూరు రోడ్డు కూడలిలో ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు**





**క్రైమ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు జూలై 15**

మంగమూరు రోడ్డు కూడలిలో ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ పి.రాజబాబు ఆదేశించారు. బుధవారం ఆయన తరచూ ప్రమాదాలు జరుగుతున్న మంగమూరు రోడ్డు కూడలిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదాలు జరగకుండా డైవర్షన్ రోడ్డు ఏర్పాటు చేసే విధంగా సాధ్యసాధ్యాలను పరిశీలించాలని జాయింట్ కమిటీ అధికారులకు సూచించారు. తరచూ ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారని దానిని నివారించే దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. అవసరమైతే ట్రాఫిక్ ను దారిని మరలించాలని ఆయన సూచించారు. ఎస్పీ హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ తరచూ ప్రమాదాలు జరిగి ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నందున ట్రాఫిక్ నియంత్రణను పాటించాలని ఆయన సంబంధిత సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డిటిసి సుశీల, రోడ్లు భవనాల శాఖ ఈఈ గోపి నాయక్, నగరపాలక సంస్థ కమిషనర్ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా రివ్యూ కమిటీ (డి ఆర్ సి ) సమావేశంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి

**గిద్దలూరు పెన్ పవర్ జులై 15**

ఒంగోలు కలెక్టరేట్ పి జీ ఆర్ఆర్ ఎస్ హాల్‌లో జిల్లా ఇంచార్జీ మంత్రి, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా రివ్యూ కమిటీ సమావేశంలో గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల పురోగతి, ప్రజా సమస్యల పరిష్కారం, వివిధ శాఖల పనితీరుపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. గిద్దలూరు నియోజకవర్గానికి సంబంధించి భూగర్భ జలాల తగ్గుచున్న దృష్ట్యా తాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండా తీసుకోవలసిన చర్యల గురించి అగ్రికల్చర్ , హార్టికల్చర్ రైతులకు అవసరమగు పరికరాలు ఎక్కువ మంది రైతులకు లబ్ధి చేకూరేలా చేయమని 544 డి హై వే రోడ్డు పై జరుగుచున్న ఆక్సిడెంట్స్ నివారణకు చర్యలు తీసుకోమని బేస్తవారి పేట నుండి ఒంగోలు కి రోడ్డు గుంతల మయమైనదని , వాటి మరమ్మతులు చేయుటకు చర్యలు తీసుకోమని కోరారు . అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల కల్పన, ప్రజలకు మెరుగైన సేవలు అందించే అంశాలపై ఎమ్మెల్యే అశోక్ రెడ్డి అధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన సూచనలు చేశారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు సత్వర ఫలితాలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు.



# రోజుకు 280 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం

### వరుసగా రెండో ఏడాది 'ట్రూ-డౌన్' అమలు: మంత్రి గొట్టిపాటి



**అమరావతి/?అద్దంకి, ఆర్.సి(పెన్ పవర్) జూలై 15:**

రాష్ట్రంలో వాతావరణ హెచ్చుతగ్గుల కారణంగా రోజుకు సుమారు 280 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం నమోదవుతున్నప్పటికీ, సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపడుతోందని రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. దేశంలో విద్యుత్ ఛార్జీలు పెంచే 'ట్రూ-అప్' విధానాన్ని అమలు చేసిన ప్రభుత్వాలు ఉన్నాయని, కానీ ఛార్జీలు తగ్గించే 'ట్రూ-డౌన్' విధానాన్ని అమలు చేసిన ఏకైక ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వమేనని ఆయన స్పష్టం చేశారు. బుధవారం అమరావతి నుంచి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో మంత్రి పలు కీలక విషయాలు వెల్లడించారు.

**ఐదేళ్లపాటు విద్యుత్ ఛార్జీలు పెంచం..**

గత రెండేళ్లుగా విద్యుత్ ఛార్జీలు పెంచకుండా మూడో ఏడాదిలోకి అడుగుపెట్టామని, ఐదేళ్ల పాటు విద్యుత్ ఛార్జీలు పెంచబోమన్న హామీకి తమ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని మంత్రి పునరుద్ఘాటించారు. బలమైన గాలుల కారణంగా విద్యుత్ లైన్లకు తాత్కాలికంగా అంతరాయాలు ఏర్పడుతున్నా, అధికారులు వెంటనే స్పందించి సరఫరాను పునరుద్ధరిస్తున్నారని తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరిస్తున్నామన్నారు.

**రూ. 6 వేల కోట్లతో మౌలిక సదుపాయాలు..**

గత ప్రభుత్వ హయాంలో పూర్తిగా దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అతి తక్కువ కాలంలోనే మళ్లీ గాడిలో పెట్టారని మంత్రి కొనియాడారు. విద్యుత్ పంపిణీ సంస్థలను బలోపేతం చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా సరఫరా వ్యవస్థను పటిష్టం చేస్తున్నామన్నారు. కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు, సబ్‌స్టేషన్ల నిర్మాణం శరవేగంగా సాగుతోందన్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలను విస్తరిస్తున్నామని తెలిపారు. విద్యుత్ శాఖకు సంబంధించి సుమారు రూ. 6,000 కోట్ల విలువైన ప్రాజెక్టులు ప్రస్తుతం వివిధ దశల్లో ఉన్నాయని, నిర్ణీత గడువులోగా అవసరమైన అన్ని సబ్‌స్టేషన్ల నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందిస్తామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెల్లడించారు.

# దళిత విద్యార్థులంటే కూటమి ప్రభుత్వానికి చిన్న చూపా

### ఎస్సి వసతి గృహం కులేందుకు సిద్ధమైన పట్టించుకోని అధికారులు

### నిధులు మంజూరు అంటు కపట నాటకం చేసారని ఆగ్రహం




**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ జులై 15**

నిరుపేద దళిత విద్యార్థులు తమ విద్యను కొనసాగించడానికి ఎస్సి వసతి గృహంలో చేరితే వసతుల లేమితో అల్లాడుతున్నారని, నిత్యం విషసర్పాలతో భయభ్రాంతులకు గురవుతున్నారని, దళిత విద్యార్థులపై కూటమి ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని ప్రజా సంఘాల జె ఏ సి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేసారు. బుధవారం పట్టణంలోని ఎస్సి వసతిగృహాన్ని జె ఏ సి నాయకులు తనిఖీ చేసి శిదిలావస్థకు చేరిన పరిస్థితులను గమనించారు. ఈ సందర్బంగా జె ఏ సి అధ్యక్షులు సింగా ప్రసాద్ మాట్లాడుతు ఏ క్షణంలో ఏ గోడ కూలుతుందో, ఏ పైకప్పు విరిగిపడుతుందో తెలియని భయానక వాతావరణంలో విద్యార్థులు కాలం వెళ్లదీస్తున్నారని వారు మండిపడ్డారు. పేద, వెనుకబడిన వర్గాల విద్యార్థులకు అండగా ఉండాల్సిన వసతి గృహం నేడు మృత్యుకుహరంగా మారిందని విమర్శించారు. ఇంత జరుగుతున్నా ప్రస్తుత కూటమి ప్రభుత్వం కళ్లుండి చూడలేని గుడ్డివానిలా వ్యవహరిస్తోందని, అధికారుల నిర్లక్ష్యం పరాకాష్టకు చేరిందని ధ్వజమెత్తారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న నిద్రమత్తు ప్రభుత్వానికి కనువిప్పు కలిగించేందుకే ఈ నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వారు స్పష్టం చేశారు. వసతి గృహం దుర్భర పరిస్థితులపై జేఏసీ ముఖ్య డిమాండ్లుచేసింది. శిథిలావస్థకు చేరిన పాత భవనం స్థానంలో తక్షణమే నూతన వసతి గృహ భవనాన్ని మంజూరు చేయాలని, భవన నిర్మాణ పనులు పూర్తయ్యే వరకు విద్యార్థులకు సురక్షితమైన ప్రత్యామ్నాయ వసతి కల్పించాలని, హాస్టల్‌లో కనీస మౌలిక వసతులు తాగునీరు, నాణ్యమైన ఆహారం, పారిశుధ్యంమెరుగుపరచాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తును, ప్రాణాలను పణంగా పెడుతున్న ప్రభుత్వ మొండి వైఖరి నశించే వరకు తాము పోరాడుతామని, నియోజకవర్గంలోని విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజాస్వామ్యవాదులు అందరూ తరలివచ్చి ఈ నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు.అనంతరం ఎమ్మార్వో విజయ భాస్కర్ కు అర్జీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో నాయకులు బట్టపోతుల వెంకటేశ్వర్లు,రాచీటి ప్రసాద్, మెడబలిమి వెంకటేశ్వరరావు,చేదురి విజయ భాస్కర్ బాల సంద్రపాటి విజయ్ చేదురి సుబ్బయ్య, యం యస్ యఫ్ జిల్లా అధ్యక్షులు చేదురి అశోక్,తుమటీ రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# ముద్రగడ్డ మృతి కాపులకు తీరని లోటు

-ప్రకాశం జిల్లా కాపునాడు ఉపాధ్యక్షులు దారం మాల్యాద్రి



**కందుకూరు పెన్ పవర్, జూలై 15:**

కాపు ఉద్యమ నేత కాపులకు బీసీ రిజర్వేషన్ కల్పించాలని సుదీర్ఘ పోరాటం చేసిన మహనీయుడు ముద్రగడ్డ పద్మనాభం మృతి కాపు సమాజానికి తీరని లోటుని ప్రకాశం జిల్లా కాపునాడు ఉపాధ్యక్షులు దారం మాల్యాద్రి ఒక ప్రకటనలో సంఘీభావం తెలియజేశారు. ముద్రగడ పద్మనాభం 1953 జనవరి 22న ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కిర్లంపూడిలో జన్మించి, తన తండ్రి వీర రాఘవరావు (రెండుసార్లు ఇండిపెండెంట్ ఎమ్మెల్యే) వారసుడిగా రాజకీయాల్లోకి ప్రవేశించిన ముద్రగడ 1978లో జనతాపార్టీ అభ్యర్థిగా ప్రత్తిపాడు నియోజకవర్గం నుంచి తొలిసారి శాసనసభకు ఎన్నికయ్యారు. 1982 , 1983, 1985 ఎన్నికల్లో ప్రత్తిపాడు నుంచే ఎమ్మెల్యేగా గెలిచారు. ఎన్టీఆర్ కేబినెట్‌లో మంత్రిగా పనిచేశారు. కాపులో అణగారిన కుటుంబాలను ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ముద్రగడ్డ కాపులను బీసీలో చేర్చాలని ఉద్యమించి రాష్ట్రంలోనే గొప్ప ఉద్యమ నాయకుడిగా నిలిచారు. ఆంధ్రప్రదేశ్ లో ఉన్న కాపులలో రాజకీయ చైతన్యం కల్పించేందుకు ఆయన వంగవీటి మోహన్ రంగాతో కలిసి పనిచేసి ఆంధ్రప్రదేశ్ లో కాపుల ఔన్నత్యం చాటారు. ఈ సందర్భగా దారం రమణయ్య , ఏకాంబరం విశ్వనాథ్ ,దారం కృష్ణమనాయుడు, తోటా శ్రీహరి నాయుడు, దారం నారయ్య , దేవిశెట్టి వెంకట్రవు ,మేడా మధు , దారం రాఘవేంద్ర ,దారం మహేష్, దాసరి సాయి నాయుడు, ఆనాల గోపి ,గోకరాజు మదన్, ఆవుల రవి గోకరాజు రవి , దేవిశెట్టి రాజేష్, గోకరాజు కొండయ్య , పంది కొండయ్య , తదితరు లు ఆయన ఆత్మకి శాంతి చేకూరలని , ఆయన కుటుంబసభులకు మనోధైర్యం కలగాలని భగవంతుడిని ప్రార్థించారు.

# గిద్దలూరులో ఘనంగా కేసన శంకరరావు జన్మదిన వేడుకలు



**గిద్దలూరు పెన్ పవర్ జులై 15**

ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, 'బీసీ బంధు' కేసన శంకరరావు జన్మదిన వేడుకలు గిద్దలూరులో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక మానసిక వికలాంగుల పాఠశాలలో రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి జాడి శ్వేత ఆధ్వర్యంలో నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జాడి శ్వేత మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం కేసన చేస్తున్న పోరాటం అభినందనీయమని, ఆయన బీసీలకు ఆత్మబంధువని కొనియాడారు. సమగ్ర కులగణన, చట్టసభల్లో రిజర్వేషన్లు, వృద్ధాప్య పింఛను పెంపు వంటి డిమాండ్ల కోసం ఆయన నిరంతరం ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నారని పేర్కొన్నారు. బీసీలందరూ ఆయన ఆశయ సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు బీసీ సంక్షేమ సంఘ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముద్రగడ పద్మనాభంకు ఘన నివాళులు



**గిద్దలూరు పెన్ పవర్ జులై 15**

కాపు ఉద్యమ నేత, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం విలువలకు కట్టుబడి రాజకీయాలు చేసిన మహోన్నత వ్యక్తి అని కేపీ నాగార్జున రెడ్డి కొనియాడారు. గిద్దలూరులోని వైసీపీ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన నివాళుల కార్యక్రమంలో ఆయన పాల్గొని ముద్రగడ పద్మనాభం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేపీ నాగార్జున రెడ్డి మాట్లాడుతూ "ముద్రగడ పద్మనాభం కాపు సామాజిక వర్గానికి మాత్రమే కాకుండా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం పోరాడారని. ఆయన సేవలు, త్యాగాలు ఎప్పటికీ చిరస్మరణీయం" అన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జోహార్ ముద్రగడ పద్మనాభం జోహార్ అని నినదించారు.

# విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ

**కందుకూరు పెన్ పవర్, జూలై 15:**

ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పడుతున్న దాతల సహకారం మరువలేనిదని కందుకూరు మండల విద్యాశాఖ అధికారులు ఎం నాగకుమార శర్మ, కె సుబ్బారెడ్డి లు పేర్కొన్నారు. మండల పరిధిలోని కోవూరు గ్రామంలోని గుత్తికొండవారిపాలెం ఆదర్శ పాఠశాలలోని విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన దారుకుమల్లి కోటిరెడ్డి - మీనమ్మ దంపతులు సుమారుగా రూ. 20,000 విలువ కలిగిన విద్యా సామాగ్రిని బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పలకలు, పెన్సిల్, బలపాలు ఎంఈఓలు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ శర్మ మాట్లాడుతూ దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. విద్యార్థులకు పలకలు, రాత పుస్తకాలు పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. ఎంఈఓ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతల చేయూత ఎంతగానో తోడ్పాటు అందిస్తుందని పేర్కొన్నారు.



**లిపాఠశాలకు కుర్చీలు బహుకరణ..**

పాఠశాలకు గ్రామానికి చెందిన నాదెళ్ల మహేంద్ర పాఠశాలకు అవసరమైన 10 కుర్చీలను బుధవారం బహుకరించారు. విలువ సుమారు రూ. 6,000 ఉంటుందని దాత తెలిపారు. ఈ సందర్భంగా దాతలకు ఎంఈఓలు, పాఠశాల సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. శ్రీనివాసరావు, ఎస్ఎంసీ ఛైర్మన్ మరియమ్మ,, సీఆర్ఎంటీ రమణారెడ్డి, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు సుబ్రహ్మణ్యం, నాదెళ్ల మాధవరావు, ఉపాధ్యాయులు మాధవరావు, తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# కందుకూరుకు గంజాయిదారులు..

# పోలీసుల వేట

**-సీలేరు--ఒడిశా సరిహద్దు నుంచి గంజాయి సరఫరా చేస్తున్నట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడి**

**-1.050 కిలోల గంజాయి స్వాధీనం.. నిందితుడి అరెస్ట్ -నంబర్ లేని పల్సర్ బైక్ సీజ్**

**-సరఫరా వ్యవస్థలోని మరిన్ని లింకులపై కొనసాగుతున్న దర్యాప్తు**

**-మాదకద్రవ్యాలపై కఠిన చర్యలు తప్పవు: జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు**




**కందుకూరు, పెన్ పవర్ జూలై 15**

కందుకూరు ప్రాంతానికి గంజాయి చేరుతున్న మార్గాలపై పోలీసులు నిఘా మరింత ముమ్మరం చేశారు. సీలేరు, ఒడిశా సరిహద్దు ప్రాంతాల నుంచి గంజాయి తీసుకొచ్చి కందుకూరు, గుడ్లూరు సహా పరిసర ప్రాంతాల్లో విక్రయిస్తున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఓ వ్యక్తిని కందుకూరు పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి 1 కిలో 50 గ్రాముల గంజాయితో పాటు నంబర్ ప్లేట్ లేని పల్సర్ ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రకాశం జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు జిల్లాలో గంజాయి, ఇతర మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు కొనసాగుతున్నాయి. ఎస్పీ ప్రత్యక్ష పర్యవేక్షణలో, కందుకూరు ఎస్డీపీఓ బాలసుబ్రమణ్యం ఆధ్వర్యంలో కందుకూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎస్.కె. అన్వర్ బాషా కు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు క్రైమ్ నంబర్ 64/2026 ఎన్డీపీఎస్ కేసులో దర్యాప్తును కొనసాగించారు. ఈ క్రమంలో కావలి మండలం ముసునూరు గ్రామానికి చెందిన కట్టా యోహాన్ (25)ను పోలీసులు అరెస్టు చేశారు. ఇతను ఆటోడ్రైవర్‌గా పనిచేస్తున్నట్లు తెలిపారు. అరెస్టు సమయంలో అతని వద్ద ఉన్న 1.050 కిలోల గంజాయిని, నంబర్ లేని పల్సర్ బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు.

**సరిహద్దు ప్రాంతాల నుంచి కందుకూరు వైపు..!**

పోలీసుల దర్యాప్తులో వెల్లడైన వివరాల ప్రకారం, నిందితుడు మరికొందరితో కలిసి సీలేరు, ఒడిశా సరిహద్దు ప్రాంతాలకు వెళ్లి గంజాయి తీసుకొచ్చి కందుకూరు, గుడ్లూరు తదితర ప్రాంతాల్లో విక్రయిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. కందుకూరు చుట్టుపక్కల గ్రామాల్లో కూడా గంజాయి సరఫరా చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసుతో గంజాయి సరఫరా గొలుసులోని మరిన్ని లింకులపై పోలీసులు దృష్టి సారించారు. గంజాయి ఎక్కడి నుంచి వస్తోంది? రవాణా వెనుక ఎవరున్నారు? స్థానికంగా ఎవరెవరికి సరఫరా అవుతోంది? అనే కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోంది.

**నెట్‌వర్క్ మూలాలపై పోలీసుల గురి...**

ఒక్క నిందితుడి అరెస్టుతో దర్యాప్తును ముగించకుండా, గంజాయి సరఫరా వ్యవస్థ మూలాలను గుర్తించేందుకు పోలీసులు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఈ కేసుతో సంబంధం ఉన్నట్లు అనుమానిస్తున్న ఇతర వ్యక్తుల పాత్రపై కూడా విచారణ కొనసాగుతోంది. స్వాధీనం చేసుకున్న గంజాయిని చట్టపరమైన విధానంలో సీజ్ చేసి, కోర్టు ద్వారా ఎఫ్ఎస్ఎల్ పరీక్షలకు పంపేందుకు చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

**యువత భవిష్యత్తుతో ఆడుకుంటే కఠిన చర్యలే...**

గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేయడంతో పాటు ఆరోగ్యం, విద్య, ఉపాధి అవకాశాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని డీఎస్పీ బాలసుబ్రమణ్యం హెచ్చరించారు.

మాదకద్రవ్యాల తయారీ, రవాణా, నిల్వ, విక్రయం, వినియోగంలో పాల్గొనే వారిపై ఎన్డీపీఎస్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. జిల్లాలో గంజాయి అక్రమ రవాణా, విక్రయాలను అరికట్టేందుకు పోలీసుల నిఘా నిరంతరం కొనసాగుతుందని ఎస్పీ హర్షవర్ధన్ రాజు తెలిపారు. కేసును ఛేదించి నిందితుడిని అరెస్టు చేసిన కందుకూరు పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు అభినందించారు.

# కందుకూరు సమస్యలపై డీఆర్సీ సమావేశంలో ఎమ్మెల్యే ఇంటూరి గళం

**-రెవెన్యూ, పంచాయతీ శాఖల్లో సిబ్బంది కొరతపై ఆందోళన**

**-ఐదు మండలాలకు ఇద్దరే ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు**

**-ఏరియా వైద్యశాలలో ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలి**

**కందుకూరు పెన్ పవర్, జూలై 15:**




కందుకూరు నియోజకవర్గంలో వివిధ శాఖల్లో నెలకొన్న సిబ్బంది కొరతతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేసి అభివృద్ధి పనులకు ఆటంకం లేకుండా చర్యలు తీసుకోవాలని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కోరారు. బుధవారం ఒంగోలులోని ప్రకాశం భవన్‌లో జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అధ్యక్షతన జరిగిన జిల్లా సమీక్షా కమిటీ (డీఆర్సీ) సమావేశంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కందుకూరు నియోజకవర్గానికి సంబంధించిన పలు కీలక సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగా రెవెన్యూ శాఖలో తీవ్ర సిబ్బంది కొరత ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నియోజకవర్గంలోని దాదాపు సగం పంచాయతీలకు రెగ్యులర్ వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు లేకపోవడంతో ప్రజలకు అవసరమైన సేవలు సకాలంలో అందడం లేదని వివరించారు. ఈ సమస్యను జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు దృష్టికి తీసుకువెళ్లి, ఖాళీ పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా కందుకూరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు గాను కేవలం రెండు మండలాల్లో మాత్రమే గ్రామీణ నీటి సరఫరా విభాగం (ఆర్‌డబ్ల్యూఎస్) ఏఈలు పనిచేస్తున్నారని తెలిపారు. తగినంత మంది సాంకేతిక సిబ్బంది లేకపోవడంతో తాగునీటి పథకాలు, ఇతర అభివృద్ధి పనుల అమలులో జాప్యం జరుగుతోందని సమావేశానికి వివరించారు. అన్ని మండలాలకు అవసరమైన సిబ్బందిని నియమించాలని కోరారు.

**ఏరియా వైద్యశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి...:** కందుకూరు ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో పలు డాక్టర్ పోస్టులు ఖాళీగా ఉన్న విషయాన్ని కూడా ఎమ్మెల్యే ఇంటూరి సమావేశంలో ప్రస్తావించారు. ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో వైద్యుల కొరత కారణంగా రోగులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన మరిన్ని సమస్యలను కూడా ఎమ్మెల్యే సమావేశంలో ప్రస్తావించి, వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. కందుకూరు నియోజకవర్గంలో ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత సమర్థవంతంగా అందేలా అవసరమైన సిబ్బంది నియామకం, మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కోరారు.

# నాగూర్ బాషా కుటుంబాన్ని పరామర్శించిన మాజి ఎమ్మెల్యే అన్నా తనయుడు కృష్ణచైతన్య



**గిద్దలూరు పెన్ పవర్ జులై 15**

గిద్దలూరు పట్టణంలోని శర్మ వీధి నందు నాగూర్ భాష కుటుంబ సభ్యులను బుధవారం గిద్దలూరు మాజీ శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇన్‌చార్జి అన్నా రాంబాబు తనయుడు అన్నా కృష్ణచైతన్య పరామర్శించారుచోటు ఖాదర్ తండ్రి,రిటైర్డ్ ఆర్.ఐ. షేక్ నాగూర్ బాషా (79)గారు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ధైర్యంగా ఉండాలని వారికి మనోధైర్యాన్ని అందించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు , స్థానికులు పాల్గొన్నారు.

# గిద్దలూరు పట్టణంలోని ఫ్లెక్స్ ప్రింటింగ్ యజమానులతో పోలీసుల సమావేశం

**మార్కాపురం డిఎస్పి యు నాగరాజు.**




**గిద్దలూరు పెన్ పవర్ జులై 15**

గిద్దలూరు పట్టణంలోని ఫ్లెక్స్ ప్రింటింగ్ యజమానులతో గిద్దలూరు పోలీసులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగాడీఎస్పీ యు. నాగరాజు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రజల శాంతి భద్రతలకు భంగం కలిగించే వివాదాస్పద చిత్రాలు, వ్యాఖ్యలు, బ్యానర్లు, ఫ్లెక్సీలను ఎట్టి పరిస్థితుల్లోనూ ముద్రించవద్దని సూచించారు. అదేవిధంగా, ముద్రణకు ముందు ప్రతి ఫ్లెక్స్‌లోని విషయాన్ని తప్పనిసరిగా పరిశీలించి, చట్టానికి విరుద్ధమైన లేదా అభ్యంతరకరమైన అంశాలు ఉన్నట్లయితే వాటిని ముద్రించకూడదని స్పష్టం చేశారు. ఎస్పీ జారీ చేసిన మార్గదర్శకాలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని ఫ్లెక్స్ ప్రింటింగ్ యజమానులకు సూచించారు.

# లబ్ధిదారురాలికి ఆటో పంపిణీ

**'పీఎం అజయ్' పథకం కింద అందజేసిన మంత్రి గొట్టిపాటి**



**అద్దంకి, ఆర్.సి(పెన్ పవర్) జూలై 15:**

జే. పంగులూరు మండలం, ముప్పవరం గ్రామానికి చెందిన వలపర్ల. ప్రసన్న కుమారికి 'పీఎం అజయ్' పథకం కింద మంజూరైన రూ.3 లక్షల విలువైన ప్రయాణికుల ఆటోను సంతమాగులూరు కార్యాలయంలో బుధవారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి. రవికుమార్ లబ్ధిదారురాలికి పంపిణీ చేశారు. ఈ వాహనానికి సంబంధించి రూ.50 వేలు ప్రభుత్వ రాయితీ పోగా, రూ.2.20 లక్షలు బ్యాంకు రుణం, రూ.30 వేలు లబ్ధిదారుని వాటాగా నిర్ణయించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కే. ఏడుకొండలు, అద్దంకి నియోజకవర్గ తెదేపా ఎస్సీ విభాగం అధ్యక్షుడు వలపర్ల. సుబ్బారావు, బీసీ నాయకుడు దాసరి. హనుమంతరావు, జే.పంగులూరు మండల వెలుగు ఏపీఎం సీహెచ్. కోటేశ్వరరావు, సీసీ జి. సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# గిద్దలూరులో "పొలం పిలుస్తోంది" కార్యక్రమం







**గిద్దలూరు పెన్ పవర్ జులై 15**

గిద్దలూరు మండలం లో సంజీవరావు పేట, ఓబులాపురం గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో "పొలం పిలుస్తోంది" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ ఖరీఫ్ 2026-27 కి సంబంధించి ఈ-పంట నమోదు కార్యక్రమం జరుగుతుందని. రైతులు అందరూ తప్పనిసరిగా ఖరీఫ్ సీజన్లో వేసిన ప్రతి ఒక్క పంటను నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఈ-పంట నమోదు చేసుకోవడం వలన అతివృష్టి , అనావృష్టి వచ్చినప్పుడు నష్టపోయిన పంటలకు ప్రభుత్వం ద్వారా అందించే నష్టపరిహారం, పంటల భీమా, మద్దతు ధర, సున్నా వడ్డీ తదితర ప్రభుత్వ సహాయలు అందాలంటే తప్పనిసరిగా ఈ-పంట నమోదు చేసుకొని ఉండాలని తెలిపారు. ఖరీఫ్ 2026-27 సీజన్ లో ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకం కింద రైతులు స్వతహాగా వారే పంట భీమా కి రైతు వాటా ప్రీమియం చెల్లించాలని తెలిపారు. ఈ సీజన్ లో ప్రకాశం జిల్లా లో వరి, కంది, సజ్జ, నువ్వులు, మినుములు ,ఎండు మిరప మొదలైన పంటలు పంటల బీమా పథకం కింద వర్తిస్థాయని తెలిపారు.పంట భీమా కంది, సజ్జ, మినుములు, నువ్వులు,ఎండు మిరప కి ఈనెల 31.వరకు వరి పంట కు ఆగస్టు 15. వరకు గడువు ఉందని తెలిపారు. పంటలు భీమా చేయదల్చిన వారు ఆధార్ కార్డు, పట్టాదారు పాసుపుస్తకాలు, పంట ధ్రువీకరణ పత్రం, బ్యాంక్ అకౌంట్, ఫోన్ నెంబర్ మొదలైనవి తీసుకొని దగ్గర లోని మీ-సేవ, సి ఎస్ సి సెంటర్, బ్యాంక్ లు మొదలైన చోట పంట భీమా కి నమోదు చేసుకోవచ్చని తెలిపారు. పై పంటలు వేసిన రైతులు తప్పనిసరిగా పంట భీమా కి నమోదు చేసుకోవాలని సూచించారు. వరి పంటకి ఎకరాకి రూ.860/-,కంది పంట కి ఎకరాకి రూ. 430/-, సజ్జ పంటకి ఎకరాకి రూ. 156/- మినుములు కి రూ.205/-, నువ్వులు కి రూ. 180/-,ఎండు మిరప కి ఎకరాకి రూ.4500/-, పత్తి కి ఎకరాకి 2100/- కట్టి పంట భీమా కి నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం ఎల్ నినో ప్రభావం ఉన్నది కావున రైతు తక్కువ కాలం పంటలు వేసుకోవాలని, నీటి అందుబాటుని బట్టి పంటలు వేసుకోవాలని ముఖ్యంగా ఆరుతడి పంటలైన అపరాలు, చిరు ధాన్యాలు వేసుకున్నట్లయితే తక్కువ నీటితో పంటలు పండించవచ్చని తెలిపారు. గ్రామ సభ అనంతరం గ్రామంలోని పత్తి, ఆముదం పంటలు క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి ఆ పంటలలో వచ్చు చీడ పీడలు , వాటి నివారణ చర్యలు రైతుల కు తెలిపారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి శ్రీనివాస రెడ్డి,గ్రామ వ్యవసాయ సహాయకులు శంకరమ్మ, మధు శంకర్ ,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది నాగిరెడ్డి , రైతులు పాల్గొన్నారు.

## జులై 18 న ప్రత్యేక లోక్ అదాలత్




**గిద్దలూరు పెన్ పవర్ జులై 25**

ఈనెల 18 వ తేదీ శనివారం గిద్దలూరు కోర్టులు లో ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించబడుతుందని గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి , మండల న్యాయ సేవల కమిటీ చైర్మన్ ఏ. ఓంకార్ తెలియజేశారు. ఈ లోక్ అదాలత్ లో "చెక్ బౌన్స్" కేసులకు సంబంధించిన కేసులు పరిష్కారం కొరకు ఈ లోక్ అదాలత్ జరుగుతుందని,కావున న్యాయవాదులు కక్షిదారులకు తెలియజేసి, కేసులు ఎక్కువగా పరిష్కరమయ్యే దిశగా సహకరించాలని న్యాయ వాదులకు జడ్జి తెలిపారు.

## ముద్రగడ పద్మనాభం అకాలమరణం బాధాకరం

**మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు**




**సి ఎస్ పురం, పెన్ పవర్ జూలై 15**

మాజీ మంత్రి సీనియర్ నాయకుడు ముద్రగడ పద్మనాభం అకాల మరణం బాధాకరణమని కనిగిరి మాజీ ఎమ్మెల్యే విశాఖపట్నం పార్లమెంట్ వైసీపీ పరిశీలకులు కదిరి బాబురావు అన్నారు. ముద్రగడ పద్మనాభం అనారోగ్యం కారణంగా హైదరాబాద్ సింధు హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మంగళవారం సాయంత్రం మృతి చెందారు.ఈ సందర్భంగా వారి కుమారుడు గిరిబాబు తో కదిరి బాబురావు ఫోన్లో మాట్లాడి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.కదిరి బాబురావు మాట్లాడుతూ కాపు సామజిక వర్గం హక్కుల కోసం, ప్రజాసమస్యల పరిస్కారం కోసం ముద్రగడ జీవితాంతం పోరాడారని కొనియాడారు. అయన మృతి తో రాష్ట్రం అనుభవజ్ఞుడైన నాయకుడిని కోల్పోయిందన్నారు. ముద్రగడ పవిత్రకు ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్లు కదిరి బాబురావు తెలిపారు.

# 18న మెగా జాబ్ మేళా

**- పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**

**కలెక్టరేట్ పెన్ పవర్, ఒంగోలు జూలై 15**



ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి సహకారంతో.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో 2026 జూలై 18 (శనివారం) న ప్రకాశం జిల్లా కొండపి నియోజకవర్గంలోని టంగుటూరు ఎంపిడిఓ కార్యాలయం ప్రాంగణంలో భారీ జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు ఏపీ ఎస్ఎస్డీసీ డిఎస్డీఓ జే. రవితేజ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో మాస్టర్ మైండ్స్, డిబిఎస్ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్ , ఫ్లిప్ కార్ట్, కియా మోటార్స్,గ్రీన్ టెక్ ఇండస్ట్రీస్, ముత్తూట్ మైక్రో ఫైనాన్స్ లిమిటెడ్, భారత్ ఫైనాన్షియల్ ఇన్ క్లూజన్ లిమిటెడ్, టాటా ఎలక్ట్రానిక్ ( ఎల్ఎంఎస్) ఎరైస్ ఆగ్రో లిమిటెడ్, ఏసిఈ స్పోకెన్ ఇంగ్లీష్ తదితర ప్రముఖ సంస్థలు పాల్గొని అభ్యర్థులను నేరుగా ఎంపిక చేయనున్నాయని తెలిపారు. ఈ జాబ్ మేళా ద్వారా 10వ తరగతి, ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లొమా, ఏదైనా డిగ్రీ, పీజీ అర్హత కలిగిన యువతకు ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉన్నాయి. ఉద్యోగాలను బట్టి నెలకు సుమారు ?11,500 నుండి ?35,000 వరకు వేతనం, అదనంగా ప్రోత్సాహకాలు, ఉచిత భోజనం, వసతి వంటి సౌకర్యాలు కూడా కొన్ని సంస్థలు కల్పిస్తాయని తెలిపారు. మొత్తం 470కు పైగా ఖాళీలు వివిధ విభాగాలలో భర్తీ చేయనున్నట్లు తెలిపారు. అర్హత కలిగిన నిరుద్యోగ యువత తమ బయోడేటా, విద్యార్హతల సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, ఇతర అవసరమైన పత్రాలతో జూలై 18న ఉదయం నిర్ణీత సమయానికి హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రవితేజ కోరారు. మరిన్ని వివరాల కోసం అబ్దుల్ రహ్మాన్ -- 91607 97311 ను సంప్రదించాలని, అలాగే ఏపీ ఎస్ ఎస్ డి సి కమాండ్ కంట్రోల్ నంబర్లు 9988853335, 8712655686, 8790118349, 8790117279 ద్వారా కూడా సమాచారం పొందవచ్చునని తెలిపారు.

## పేద విద్యార్థి ని చదువు కు సూర్య శ్రీ ట్రస్ట్ అండ

**కాలేజీ ఫీజు కి రూ.42 వేలు**

**ఆర్థిక సహాయం అందజేత**



**కల్చరల్ రిపోర్టర్, పెన్ పవర్ ఒంగోలు జూలై 15**

పేదరికంలో ఉన్న కుటుంబాలకు అండగా నిలుస్తూ సూర్య శ్రీ చారిటబుల్ ట్రస్ట్ మరోసారి తన ఉదారతను చాటుకుంది. ఒంగోలు బలరాం కాలనీలో నివసిస్తున్న షేక్ సుభాని ఆటో నడుపుకుంటూ వచ్చిన చిన్న ఆదాయంతో జీవిస్తూ ఉంటారు. వారి కుమార్తె షేక్ మదిని శ్రీ హర్షిణీ కాలేజీలో ఇంటర్ ఫస్టియర్ చదువుకుంటూ 500 కి 491 సాధించింది. కాలేజీ ఫీజు నిమిత్తం ట్రస్ట్ సెక్రెటరీ సర్దార్ భాష కి సంప్రదించగా ప్రవాస భారతీయుడు ఆర్ల అనుదీప్ చౌదరి గారి సహకారంతో రూ.42.000 లు ఆర్థిక సహాయాన్ని స్వయంగా కాలేజీ దగ్గరికి వెళ్లి సర్దార్ అందజేశారు. ట్రస్ట్ సెక్రెటరీ సర్దార్ భాష మాట్లాడుతూ మదిని పై చదువులు చదువుతానంటే ఆ కుటుంబానికి తప్పకుండా అండగా ఉంటామని తెలిపారు. కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవడమే తమ సూర్య శ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన లక్ష్యం అని తెలిపారు. మా కుమార్తె చదువు సజావుగా జరగడానికి సహకరించిన సర్దార్ భాష, దాత ఆర్ల అనుదీప్ చౌదరి కి విద్యార్థిని తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్సీ, ఎస్టీలకు పూర్తి ఉచితంగా సోలార్ విద్యుత్ అందిస్తున్నాం

**- రాష్ట్ర చరిత్రలో మొట్ట మొదటిసారి విద్యుత్ ఛార్జీలు ట్రూ డౌన్ చేశాం**

**- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు జూలై 15**

ఎస్సీ, ఎస్టీలకు పూర్తి ఉచితంగా సోలార్ విద్యుత్ అందిస్తున్నామని, పీఎం సూర్య ఘర్ పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు. బుధవారం ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెం ఎస్సీ కాలనీలో పీఎం సూర్య ఘర్ సోలార్ ప్యానల్స్ ని మంత్రి డిఎస్ బీవీ స్వామి, మ్యారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి డా.స్వామి మాట్లాడుతూ... ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సోలార్ విద్యుత్ ప్యానెళ్ల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. ఎస్సీ, ఎస్టీలకు వందశాతం, ఇతరులకు 40శాతం రాయితీతో సోలార్ ప్యానెళ్లను పంపిణీ చేస్తున్నట్లు మంత్రి వివరించారు. ఈ పథకం ద్వారా నెలకు 300 యూనిట్ల వరకు విద్యుత్ను ఉత్పత్తి చేయొచ్చని, మధ్యతరగతి కుటుంబాలకు విద్యుత్ బిల్లుల భారం తగ్గించవచ్చని అన్నారు. అదనంగా ఉత్పత్తి చేసే విద్యుత్తుని ప్రభుత్వానికి అమ్మవచ్చన్నారు. ఈ పథకంతో భవిష్యత్లో విద్యుత్ కొరతకు అడ్డుకట్ట వేసే అవకాశం ఉందన్నారు. పీఎం సూర్య ఘర్ పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. కూటమి పాలనలో విద్యుత్ రంగంలో విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చామని, రాష్ట్ర చరిత్రలో మొట్ట మొదటిసారి విద్యుత్ ఛార్జీలు ట్రూ డౌన్ చేశామని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

## అద్దంకిలో నేడు ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం.

**మంత్రి గొట్టిపాటి ఆధ్వర్యంలో కిమ్స్ వైద్య బృందంతో పరీక్షలు.**





**అద్దంకి, ఆర్.సి(పెన్ పవర్) జూలై 15:**

క్యాన్సర్ వ్యాధి ముందస్తు గుర్తింపు, ప్రజల ఆరోగ్య శ్రేయస్సు కోసం గురువారం (జులై 16న) స్థానిక భవానీ సెంటర్ వద్ద గల వినాయక గుడి ఎదురుగా ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరాన్ని నిర్వహించనున్నారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి. రవికుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగనుంది. ఒంగోలు కిమ్స్ ఆసుపత్రికి చెందిన ప్రత్యేక బస్సు (క్యాన్సర్ స్క్రీనింగ్ ఆన్ వీల్స్) ద్వారా ఆంకాలజీ వైద్యుల బృందం ప్రజలకు ఉచితంగా పరీక్షలు చేయనున్నారు. ఆరోగ్యశ్రీ, ఈహెచ్ఎస్ కార్డులు ఉన్నవారికి సైతం అవసరమైన సేవలు అందుబాటులో ఉంటాయి. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులను ముందుగానే గుర్తించేందుకు ఏర్పాటు చేసిన ఈ అరుదైన అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

## పారదర్శకత కోసమే 'మన డబ్బులు - మన లెక్కలు'

**పంగులూరు మండలంలో వీవోఏలు, ఈ-నారి ప్రతినిధులకు శిక్షణ.**





**అద్దంకి, ఆర్.సి(పెన్ పవర్) జూలై 15:**

స్వయం సహాయక సంఘాల సభ్యుల ఆర్థిక లావాదేవీల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెంచేందుకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన 'మన డబ్బులు - మన లెక్కలు' కార్యక్రమంలో భాగంగా పంగులూరు మండలంలో బుధవారం విస్తృత అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు. చందలూరు గ్రామ పంచాయతీ భవనంలో, రేణింగవరం ఎంపీపీ పాఠశాలలో, పంగులూరు వెలుగు కార్యాలయంలో వీవోఏలు, ఈ-నారి ప్రతినిధులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. చందలూరు, పంగులూరు సమావేశాల్లో ఏపీఎం సీహెచ్. కోటేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. ప్రతి సంఘం సభ్యురాలికి ఈ కార్యక్రమంపై అవగాహన కల్పించడంతో పాటు, అందరి ఫోన్లలో 'సూపర్ ఈ-నారి యాప్'ను డౌన్‌లోడ్ చేయించాలని సూచించారు. జూలై 16, 17 తేదీల్లో అన్ని గ్రామ సమాఖ్యల (వీవో) ఆధ్వర్యంలో సమావేశాలు జరపాలని, 18వ తేదీన అన్ని పంచాయతీల్లో అవగాహనా ర్యాలీలు నిర్వహించాలని ఆదేశించారు. అలాగే ఈ నెల 18 నుంచి 31వ తేదీ వరకు అన్ని సంఘాల్లో సమావేశాలు జరిపి యాప్ డౌన్‌లోడ్ ప్రక్రియ పూర్తి చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఈ శిక్షణా కార్యక్రమాల్లో సీసీలు ఎం. చంద్రశేఖర్, సురేష్, సీహెచ్ సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి -బొబ్బూరి రమేష్

**సి ఎస్ పురం, పెన్ పవర్ జూలై 15**



ఎన్డిఏ కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించాలని మండల టిడిపి అధ్యక్షులు బొబ్బూరి రమేష్ అన్నారు మండల కేంద్రంలోని సి.ఎస్.పురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం కనిగిరి శాసనసభ్యులు, ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండల టిడిపి అధ్యక్షులు బొబ్బూరి రమేష్ అధ్యక్షతన మండల స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షులు బొబ్బూరి రమేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని పాలన సాగిస్తోందన్నారు. రాష్ట్ర అభివృద్ధి, రైతు సంక్షేమం, మహిళా సాధికారత, యువతకు ఉపాధి అవకాశాల కల్పన, విద్యార్థులకు ప్రోత్సాహక కార్యక్రమాల అమలులో ప్రభుత్వం ముందంజలో ఉందని అన్నారు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని ఆయన కొనియాడారు. నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధి, రహదారుల నిర్మాణం, తాగునీటి సదుపాయాల కల్పన, విద్యా మరియు వైద్య రంగాల బలోపేతానికి ఎమ్మెల్యే విశేష కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి రానున్న స్థానిక సంస్థల విజయం సాధించుటకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చెరుకుపల్లి వెంకటరెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు అట్లూరి రామకృష్ణంరాజు, మన్నేపల్లి శ్రీనివాసులు, దాసరి మల్లికార్జున టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## మేదరమెట్ల పంచాయతీకి ఐఎస్ఓ గుర్తింపు

**కమిషనర్ కృష్ణతేజ చేతుల మీదుగా సర్టిఫికెట్ అందుకున్న పీడీవో లక్ష్మీకాంత్**

**అద్దంకి, ఆర్.సి(పెన్ పవర్) జూలై 15:**

ప్రకాశం జిల్లా, కొరిశపాడు మండలం, మేదరమెట్ల గ్రామ పంచాయతీకి అరుదైన గౌరవం దక్కింది. పంచాయతీ కార్యాలయం పౌరులకు అందిస్తున్న అత్యుత్తమ సేవలు, పారదర్శక విధానాలకు గాను ప్రతిష్టాత్మక 'ఐఎస్ఓ 9001:2015' క్వాలిటీ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ధ్రువీకరణ పత్రం వరించింది. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కృష్ణతేజ చేతుల మీదుగా మేదరమెట్ల పంచాయతీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ లక్ష్మీకాంత్ ఈ ప్రతిష్టాత్మక పురస్కారాన్ని అందుకున్నారు. టాటా సంస్థకు చెందిన టీక్యూ సెర్ట్ జారీ చేసిన ఈ సర్టిఫికెట్ మూడేళ్ల పాటు (మే 11, 2029 వరకు) చెల్లుబాటులో ఉంటుంది. తమ పంచాయతీకి జాతీయ స్థాయి గుర్తింపు రావడం పట్ల స్థానిక అధికారులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# అన్నదానానికి రూ. 80 వేల విరాళం



**అద్దంకి, ఆర్.సి(పెన్ పవర్) జూలై 15:**
జె. పంగులూరు మండలం, తూర్పు కొప్పెరపాడు గ్రామానికి చెందిన అంజమ్మ.. తన తల్లిదండ్రులు కీర్తిశేషులు ఎనికపాటి. వెంకటసుబ్బయ్య, గోవిందమ్మల జ్ఞాపకార్థం అద్దంకి మండలం, సింగరకొండలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానానికి అన్నదానం నిమిత్తం రూ. 80,000 విరాళంగా అందజేశారు. ఈ నగదును ఆమె ఆలయ కార్యనిర్వహణాధికారి మందమంచి. తిమ్మనాయుడు, ధర్మకర్తల మండలి సభ్యుడు నూతి. ప్రసాద్‌లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంజమ్మతో పాటు ఎనికపాటి. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలి

## - వ్యవసాయ అధికారి సైదాలి







**సంతమాగులూరు, పెన్ పవర్, జూలై 15**
పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా బుధవారం సంతమాగులూరు మండలంలోని కామేపల్లి, పుట్టవారిపాలెం గ్రామాల రైతు సేవా కేంద్రాల వద్ద రైతులతో అవగాహన సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాల్లో వ్యవసాయ అధికారి ఎస్.కె. సైదా పాల్గొని కార్యక్రమం ముఖ్య ఉద్దేశాలను వివరించారు. ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రైతులు వ్యవసాయ అధికారులు, సంబంధిత శాస్త్రవేత్తలు అందించే సూచనలను ఎప్పటికప్పుడు పాటించాలని సూచించారు. భూసారాన్ని పెంచుకునేందుకు పచ్చిరొట్ట పంటలను సాగు చేసి పూత దశలో భూమిలో కలియదున్నడం ద్వారా కార్బన్ శాతం పెరిగి భూమి మరింత సారవంతంగా మారుతుందని తెలిపారు. అలాగే పంట మార్పిడి విధానాలు, భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగం, పంట బీమా ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ఏపీఏఐఎంఎస్ యాప్ ద్వారా యూరియా, డీఏపీ పంపిణీ జరుగుతుందని, ప్రతి రైతు తమ మొబైల్‌లో యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుంటే వ్యవసాయ శాఖ నిర్వహించే కార్యక్రమాలు, సేవల వివరాలను సులభంగా తెలుసుకోవచ్చని వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకుడు కళ్యాణ్, ఐసీఆర్‌పీ ఖదీరున్నీసా, రైతులు పాల్గొన్నారు.

# నైపుణ్యంతో కూడిన విద్య అవసరం

## హెచ్‌ఎం షేక్ ఖాదరున్నీసాబేగం




**సి.ఎస్.పురం,పెన్ పవర్ జూలై 15**
మండల కేంద్రంలోని సి.ఎస్.పురం పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఒకేషనల్ ఎడ్యుకేషన్ కార్యక్రమంలో భాగంగా ప్రపంచ యువత నైపుణ్య దినోత్సవాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షేక్ ఖాదరున్నీసా బేగం అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థుల కోసం క్విజ్ పోటీలు, చార్ట్ ప్రిపరేషన్, ఆటల పోటీలను నిర్వహించారు. పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు షేక్ ఖాదరున్నీసా బేగం మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు నైపుణ్యాలను కూడా అభివృద్ధి చేసుకోవడం నేటి పోటీ ప్రపంచంలో ఎంతో అవసరమని తెలిపారు. నైపుణ్యంతో కూడిన విద్య విద్యార్థుల భవిష్యత్కు బలమైన పునాదిగా నిలుస్తుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఒకేషనల్ ఒకేషనల్ ట్రైనర్స్ రాధాకృష్ణ, యం రవి, మహేష్, పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# సమన్వయంతో జిల్లా సమగ్ర అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి

*- ప్రకాశం, మార్కాపురం జిల్లాల ఇన్చార్జి మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి*

*- ఉమ్మడి ప్రకాశం జిల్లా డి.ఆర్.సి. సమావేశంలో పాల్గొన్న మంత్రులు డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, గొట్టిపాటి రవికుమార్, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ప్రకాశం, మార్కాపురం జిల్లాల కలెక్టర్లు పి.రాజాబాబు, విజయ సునీత, ఉమ్మడి జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు, ప్రకాశం, మార్కాపురం జిల్లాల జాయింట్ కలెక్టర్లు కల్పనా కుమారి, పులి శ్రీనివాసులు, కందుకూరు సబ్ కలెక్టర్ డి. హిమ వంశీ, ఇరు జిల్లాల ఎమ్మెల్యేలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు*


















**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు జూలై 15**
జిల్లా సమగ్ర అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవడంలో అధికార యంత్రాంగం మరింత సమన్వయంతో చురుకుగా వ్యవహరించాలని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి, ప్రకాశం, మార్కాపురం జిల్లాల ఇన్చార్జి మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి చెప్పారు. బుధవారం ఆయన అధ్యక్షతన ఉమ్మడి ప్రకాశం జిల్లా డి.ఆర్.సి. సమావేశం ప్రకాశం భవనంలో జరిగింది. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ప్రకాశం, మార్కాపురం జిల్లాల కలెక్టర్లు పి.రాజాబాబు, విజయ సునీత, ఉమ్మడి జిల్లా ఎస్పీ శ్రీ. వి. హర్షవర్ధన్ రాజు, ప్రకాశం, మార్కాపురం జిల్లాల జాయింట్ కలెక్టర్లు కల్పనా కుమారి,పులి శ్రీనివాసులు, కందుకూరు సబ్ కలెక్టర్ డి. హిమ వంశీ, ఇరు జిల్లాల ఎమ్మెల్యేలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు పాల్గొన్నారు. అటవీ, తాగునీటి సరఫరా, పంచాయతీరాజ్, వ్యవసాయ - అనుబంధ శాఖలు, రోడ్డు భవనాలు, నీటిపారుదల రంగాలపై ఈ సమావేశంలో ప్రధాన చర్చ జరిగింది. ప్రజా ప్రతినిధులు లేవనెత్తిన సమస్యలు, ప్రస్తావించిన అంశాలను పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఇరు జిల్లాల కలెక్టర్లు ఈ సమావేశంలో చెప్పారు. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ మార్కాపురం జిల్లాకు పూర్తిస్థాయిలో అధికారులను కేటాయించనందున ప్రస్తుతం ఇరు జిల్లాలకు కలిపి డీ.ఆర్.సీ. సమావేశం పెట్టామన్నారు. తదుపరి సమావేశం ఆయా జిల్లాలలోనే వేరువేరుగా ఉంటుందన్నారు. ఎల్ నినో ప్రభావం ఉంటుందని వాతావరణ శాస్త్రవేత్తలు చెప్పినందున తాగు, సాగునీటికి ఇబ్బంది లేకుండా అధికారులు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని ఆయన చెప్పారు. చేపలు పట్టుకునేందుకు చెరువులో నీళ్లు ఇష్టారాజ్యంగా వదిలేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సంబంధిత పంచాయతీ కార్యదర్శులను బాధ్యులను చేస్తామన్నారు. హార్టికల్చర్ హబ్ గా మార్కాపురం జిల్లాను ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్నదని, రైతులకు అవసరమైన పరికరాలను, స్ప్రింక్లింగ్ లను ప్రభుత్వం అందిస్తున్నదని తెలిపారు. వెలుగొండ ఫలాలను ప్రజలు సత్వరం పొందేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఆయా విషయాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. వాణిజ్య పంటల వైపు రైతులను మళ్లించాలని అధికారులకు చెప్పారు. రిజర్వు ఫారెస్ట్ అధికారులు కేంద్రం పరిధిలో ఉన్నాము కదా ... రాష్ట్ర ప్రభుత్వంతో సంబంధం లేనట్లు వ్యవహరిస్తే కుదరదని మంత్రి హెచ్చరించారు. అటవీ భూముల పరస్పర మార్పిడి, స్థానిక గిరిజనులకు ఉద్యోగ కల్పనలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే ఊరుకోబోనని హెచ్చరించారు. జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకోవాల్సిందేనని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్లు, డ్రైనేజీలు, ఇతర నిర్మాణాల విషయంలో నిబంధనలు ఉల్లంఘించకుండా చూడాలని అధికారులకు చెప్పారు. మంత్రి రవికుమార్ మాట్లాడుతూ చెరువులోని చేపలను పట్టుకునేందుకు నీటిని వదిలేస్తున్నారని, ఇది సరికాదని అన్నారు. ప్రస్తుతం ఎల్ నినో పరిస్థితుల్లో ఇలాంటి చర్యల వలన ఆయా చెరువుల్లో నీరు వృధా కావడంతో పాటు సమీప గ్రామాల్లోని భూగర్భ నీటిమట్టం కూడా పడిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మంచినీటి పైప్ లైన్ల కోసం రోడ్లను తవ్వుతున్నారని, అనంతరం వాటిని సక్రమంగా పూడ్చకుండా వదిలేయడం వలన ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని అన్నారు. పైపులైన్లు వేసే కాంట్రాక్టర్లే తిరిగి రోడ్లకు పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయాల్సి ఉంటుందన్నారు. సంబంధిత కాంట్రాక్టు లోనే ఈ విషయాలను స్పష్టంగా పొందుపరుస్తున్నందున అధికారులు వాటిని అమలయ్యేలా పర్యవేక్షించాలని మంత్రి ఆదేశించారు. 2014-19 కాలంలో పంచాయతీరాజ్ శాఖలో చేపట్టిన పనులకు బిల్లులను చెల్లించేందుకు ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు చెప్పారు. సంబంధిత అధికారులు కలెక్టర్ తో చర్చించి బిల్లులను ప్రభుత్వానికి పంపించాలని ఆయన చెప్పారు. జాతీయ రహదారుల్లో ప్రమాదాలను నివారించేందుకు పెట్రోలింగ్ వాహనాలను సమర్థంగా వినియోగించాలని అధికారులకు సూచించారు. మేదరమెట్ల మంచినీటి పథకానికి సంబంధించిన నిర్వాసితులకు బిల్లులు చెల్లించేందుకు ప్రభుత్వం బడ్జెట్ కేటాయించినందున అవసరమైన చర్యలను చేపట్టాలని అధికారులను ఆయన ఆదేశించారు. జాతీయ రహదారుల్లో నీళ్లు నిలిచిపోవడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయని, డ్రైనేజీ వ్యవస్థను సక్రమంగా ఏర్పాటు చేయాలని మంత్రి చెప్పారు. మంత్రి స్వామి మాట్లాడుతూ అటవీ అధికారులు చురుకుగా స్పందిస్తే వారి పరిధిలో లేని భూములు రెవెన్యూ శాఖ పరిధిలోకి వస్తాయని, వీటిని పరిశ్రమల ఏర్పాటుకు వినియోగించుకోవచ్చని చెప్పారు. ఈ పరిస్థితి తన నియోజకవర్గంలో కూడా ఉందన్నారు. తూర్పు నాయుడుపాలెం సమీపంలోని బాపూజీ కాలనీ వద్ద కూడా జాతీయ రహదారిని దాటేందుకు ప్రజలు సుమారు మూడు కిలోమీటర్లు వెళ్లి తిరిగి రావాల్సి వస్తున్నట్లు చెప్పారు. వీటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎంపీ మాగుంట మాట్లాడుతూ సింగరాయకొండలోని జాతీయ రహదారిపై ఉన్న ఎమర్జెన్సీ లాండింగ్ ఫెసిలిటీ వలన రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు చెప్పారు. దీనితోపాటు జిల్లా యంత్రాంగం ఇచ్చే నివేదికలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని చెప్పారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన రావు మాట్లాడుతూ అటవీ భూముల విషయంలో రెవెన్యూ, అటవీ శాఖల మధ్య యాజమాన్య హక్కులపై స్పష్టత కావాల్సి ఉందన్నారు. కొత్తపట్నం మండలం పల్లెపాలెం అటవీ భూములకు సంబంధించి ఆర్.ఎస్.ఆర్. లో అటవీ భూములుగా ఉందని, అయినా తమవి కావని ఆ శాఖ అధికారులు అంటున్నారని చెప్పారు. ఈ దృష్ట్యా వాటిని రెవెన్యూ భూములుగా బదలాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మేదరమెట్లలోని మంచినీటి పథకం నుంచి అద్దంకి, సంతనూతలపాడు, ఒంగోలు నియోజకవర్గాలకు మంచినీటి సరఫరా జరుగుతున్నందున పైపుల మరమ్మతులకు చర్యలు తీసుకోవాలని, అవకాశం ఉంటే డిఎంఎఫ్ నిధులను వినియోగించాలని చెప్పారు. గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి మాట్లాడుతూ రంగనాయక స్వామి ఆలయం వద్ద 60 సెంట్లు రిజర్వు అటవీ భూమి అవసరం ఉన్నదని, కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని రిజర్వ్ ఫారెస్ట్ అధికారులకు సూచించారు. ఆ భూమిని కేటాయిస్తే ప్రత్యామ్నాయ భూమి ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. రిజర్వు ఫారెస్ట్ లో వెదురు బొంగుల ఆధారంగా జీవనోపాధి పొందుతున్న స్థానిక గిరిజనులకు ఔట్‌సోర్స్ విధానం ద్వారా ఉపాధి కల్పించేలా దృష్టి సారించాలన్నారు. బేస్తవారిపేట నుంచి కంభం వరకు జాతీయ రహదారి పైన ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, వీటి నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ మార్కాపురం, పొదిలిలో త్రాగునీటికి ఇబ్బందులు తలెత్తినప్పుడు ట్యాంకర్ల ద్వారా మంచినీళ్లు సరఫరా చేసిన వారికి రెండేళ్లుగా బిల్లులు పెండింగ్లో ఉన్నాయన్నారు. పొదిలి నగర పంచాయతీగా మారక మునుపు చేపట్టిన పనులకు సంబంధించిన బిల్లులు కూడా పెండింగ్లో ఉన్నాయన్నారు. వీటి చెల్లింపునకు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. జాతీయ రహదారులపై గ్రామాల్లో లైట్లు లేవని, ఈ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజల చిరకాల కోరిక అయిన వెలుగొండ ప్రాజెక్టు ఫలాలు పొందేందుకు సమయం ఆసన్నమైంది అన్నారు. ఈ దిశగా సహకరించిన అధికారులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ వెలుగొండ ప్రాజెక్టు కాలువ మార్గం మీదగా గ్రీన్ ఫీల్డ్ రహదారి వెళ్తా ఉందని చెప్పారు. ఈ పరిస్థితిని చక్కదిద్దేందుకు డీ.పీ.ఆర్.ను పరిశీలించి సంబంధిత అధికారులు సమన్వయంతో చేయాలన్నారు. లేనిపక్షంలో 100 కోట్ల రూపాయల ప్రజాధనం ఖర్చుపెట్టి మరోసారి నిర్మాణం చేపట్టాల్సిన పరిస్థితి తలెత్తుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

సంతనూతలపాడు ఎమ్మెల్యే బి.ఎన్. విజయ్ కుమార్ మాట్లాడుతూ ఎండ్లూరు చెరువులో ఉన్న చేపలను పట్టుకోవటం కోసం అంటూ నీటిమట్టం తగ్గినప్పటికీ సాగర్ జలాలతో నింపడంలో అధికారులు వేచి చూసే ధోరణితో వ్యవహరిస్తున్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు. జాతీయ రహదారులపై నీళ్లు నిలుస్తున్నాయని, రోడ్ల వెంట డ్రైనేజీలు నిర్మించకపోవడంతో ఈ పరిస్థితి తలెత్తిందని అన్నారు. దీని పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మార్కాపురం - సంతనూతలపాడు- కొండపి మీదగా రామయ్య పట్నం పోర్టుకు కొత్త రోడ్డు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ తన నియోజకవర్గంలో వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, ఏఈఈల కొరత ఉందన్నారు.

ప్రకాశం జిల్లాలో విలీనమై ఆరు నెలలు గడిచినందున ఈ సమస్య పరిష్కారంపై దృష్టి పెట్టాలని అధికారులను కోరారు. ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ తన నియోజకవర్గంలో సిసి రోడ్ల నిర్మాణం, మంచినీటి బోర్లకు మరమ్మతుల అవసరం ఉందన్నారు. ఎయిమ్స్ కు బస్సు సౌకర్యం కల్పించాలని, మార్కాపురం జిల్లాలో పాలిటెక్నిక్ కాలేజ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. వెలుగొండ నుంచి టీ-5 కాలువ నిర్మాణంపై దృష్టి పెట్టాలని కోరారు. చిన్న స్పెల్లింగ్ దోషాల వలన వెలుగొండ ప్రాజెక్టు పరిహారం పొందటంలో 1150 మంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, దీని పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. మ్యారీటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న బిల్లులను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. టూరిజం కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ మాట్లాడుతూ పర్యాటక శాఖ తరపున హోటల్స్ నిర్మించేందుకు మార్కాపురంలో రెండు ఎకరాల స్థలం కేటాయించాలని కోరారు. తన సొంత గ్రామమైన బింగినపల్లిలో కూడా చేపలను పట్టుకునేందుకు చెరువులోని నీటిని వదిలేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర సాంస్కృతిక మిషన్ చైర్మన్ పొడపాటి తేజస్వి మాట్లాడుతూ ఒంగోలులో డాన్స్, మ్యూజిక్ అకాడమీ నిర్మించేందుకు ఫీజిబిలిటీ రిపోర్టును త్వరగా ప్రభుత్వానికి పంపించాలని కోరారు. ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ జిల్లాలో నేర నియంత్రణకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. గత ఏడాదితో పోల్చితే ప్రస్తుత సంవత్సరం తొలి ఆరు నెలల్లో మహిళలపై నేరాలు 23 శాతం తగ్గాయి అన్నారు. బహిరంగ ప్రదేశాలలో మద్యపానం చేయకుండా కట్టడి చేసేందుకు ప్రత్యేక దృష్టి సారించామన్నారు. మాదక ద్రవ్యాల రవాణాను అడ్డుకునేందుకు, వాటి వినియోగం వలన కలిగే దుష్ప్రభావాల గురించి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు చర్యలు విస్తృతం చేశామన్నారు. రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 220 కుంభాకార దర్పణాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ సమావేశంలో పిడిసిసి బ్యాంకు చైర్మన్ కామేపల్లి సీతారామయ్య, డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ మిషన్ చైర్మన్ మారెడ్డి శ్రీనివాసరెడ్డి, మాల కార్పొరేషన్ చైర్మన్ పి. విజయకుమార్, ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ షేక్ రియాజ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ముప్పవరపు సునీత, దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ గొట్టిపాటి లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# పైరెడ్డిపాలేం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

**పొన్నలూరు పెన్ పవర్ జులై 15**
మండలంలోని పొన్నలూరు పైరెడ్డి పాలెం గ్రామాలలో వ్యవసాయాధికారి వి రాము ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయధికారి మాట్లాడుతూ రాబోయే 2026-27 సీజన్లో యూరియా డి ఏ పి ఎరువుల విక్రయాలు గురించి ప్రత్యేక ఏ పి ఏ ఐ ఎం ఎస్ యాప్ ద్వారా ఎలా కొనుగోలు విక్రయాలు చేయాలో మండల వ్యవసాయ అధికారి వివరించారు. ముందుగా గ్రామ వ్యవసాయ సిబ్బంది వారి సచివాలయం పరిధిలోని సాగు చేయు రైతులను ప్రత్యేకమైన ఏ పి ఏ ఐ ఎం ఎస్ యాప్ లో రిజిస్టర్ చేసి పొందుపరచాలి, తదుపరి ప్రైవేట్ రిటైల్ డీలర్ మరియు పి ఏ సి ఎస్ షాపులను వారి పరిధిలో అనుసంధానం చేయాలి,అలాగే ఎరువుల షాప్ డీలర్లు అదే యాప్ లో వారి షాపులను రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు. యూరియా డి ఏ పి ఎరువులను పారదర్శకంగా పొలం వున్న రైతులందరికీ వారి ఆధార్ నెంబర్తో అనుసంధానం అయిన పొలానికి ఎరువులను సచివాలయం రిటైల్ ఎరువుల షాపుల ద్వారా విక్రయించబడును అని తెలిపారు, ఈ విధానం ద్వారా రైతులు ఇబ్బంది పడకుండా కృత్రిమ కొరత లేకుండా, ఎరువుల పక్కదారి మళ్లింపు నివారణకు, అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెట్ తరలింపు,కౌలు రైతులకు నష్టం కలగకుండా ఉండటానికి యూరియా, డి ఏ పి అవసరానికి మించి వాడకం తగ్గించడానికి ఈ విధానాన్ని ఏర్పాటు చేసారని మండల వ్యవసాయధికారి తెలియజేసారు.




ఎల్ నినో ప్రభావం వలన వర్షాలు తగ్గడం వలన తక్కువ కాల పరిమితి గల పంటలు వేసుకోవాలని, పంట మార్పిడి చేసుకొని సజ్జ, జొన్న, కొర్ర, రాగి మొదలగు ఆరుతడి పంటలు వేసుకోవాలని సూచించారు. ప్రతి రైతు ఏ పి ఎయిమ్స్ యాప్ లో రైతు నమోదు చేసుకొని యూనిక్యూ నెంబర్ తీసుకొని నమోదు చేసుకోవాలని తెలియజేసారు పశు వైద్యధికారి ,శివరామకృష్ణ మాట్లాడుతూ పశు కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా




రైతులకు7% వడ్డీతో 2లక్షల వరకు రుణాలు పొదావ్వచ్చునని తెలిపారు. మరియు ఇతర సబ్సిడీలు గురించి వివరించారు.,ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది అనూష, కవిత, నాగరాజు ఆయా గ్రామాల వ్యవసాయ సిబ్బంది టి. వి వెంకట్ నారాయణ,వై. సుష్మ , రెండు గ్రామాల గ్రామ పెద్దలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం, ఎమ్మెల్యే అశోక్ రెడ్డి చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

## గిద్దలూరు పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశా వలి..






**గిద్దలూరు పెన్ పవర్ జులై 15**

గిద్దలూరు పట్టణం : గిద్దలూరు పట్టణ తెలుగుదేశం పార్టీ బలోపేతమే ధ్యేయంగా, కూటమి ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లేందుకు స్థానిక పార్టీ కార్యాలయంలో పట్టణ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం ఘనంగా నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు సయ్యద్ షానేశావలి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పట్టణ కార్యకర్తలు, నాయకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశా వలి మాట్లాడుతూ, గిద్దలూరు నియోజకవర్గ వర్గ వికాసానికి , పట్టణ సమగ్ర అభివృద్ధికి స్థానిక శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడారు. రాష్ట్ర కూటమి ప్రభుత్వం నుండి నిరంతరం ప్రత్యేక నిధులను రాబడుతూ గిద్దలూరును ప్రగతి పథంలో నడిపిస్తున్నారని గుర్తు చేశారు. ఇందులో భాగంగానే ఇటీవల కాలంలో ఎన్నడూ లేని విధంగా పట్టణానికి రూ. 50 కోట్ల భారీ వ్యయంతో "బీసీ గురుకుల పాఠశాల, హాస్టల్" మంజూరు చేయించడం ఎమ్మెల్యే నిరంతర కృషికి నిదర్శనమన్నారు. గిద్దలూరు పట్టణంలో దశాబ్దాలుగా వేధిస్తున్న మౌలిక సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని వివరించారు. పట్టణంలో సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ ఆధునికీకరణ, త్రాగునీటి ఎద్దడి రాకుండా నూతనంగా మంచినీటి బోర్లు వేయించడం లాంటి అనేక పనులను ప్రణాళికాబద్ధంగా చేపడుతున్నట్లు తెలిపారు. స్థానికంగా ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, "ప్రజా దర్బార్" ద్వారా ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకొని వాటికి సత్వరమే పరిష్కారం చూపుతున్నారని గుర్తు చేశారు. అంతేకాకుండా, నియోజకవర్గంలో పేద ప్రజల ఆరోగ్య భద్రతకు అండగా నిలుస్తూ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఇప్పటివరకు రికార్డు స్థాయిలో రూ. 10 కోట్ల నిధులను మంజూరు చేయించి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారని, దివ్యాంగుల జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి మోటారు సైకిళ్లు, త్రీ వీలర్ సైకిళ్లను పంపిణీ చేశారని వివరించారు. ఈ క్రమంలో పార్టీ కార్యకర్తలు ఎవరూ మౌనంగా ఉండటానికి వీల్లేదని, ప్రభుత్వం, ఎమ్మెల్యే చేసిన ప్రతి మంచి పనిని, అభివృద్ధిని ప్రతి వార్డులోనూ, వీధి వీధిలోనూ ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తల పైనే ఉందని పిలుపునిచ్చారు. 'పేదల సేవలో' భాగంగా ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న పెన్షన్ల పంపిణీ లాంటి కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ చురుగ్గా పాల్గొని, లబ్ధిదారులకు సకాలంలో పెన్షన్లు అందేలా చూడాలన్నారు. పార్టీ బలోపేతానికి, క్రమశిక్షణకు కట్టుబడి ఉంటూ అధిష్ఠానం ఆదేశించిన ప్రతి నియోజకవర్గ, ప్రాంతీయ శిక్షణా కేంద్రాల ద్వారా క్యాడర్ నైపుణ్యాల పెంపు వంటి సంస్థాగత కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. ఇటీవల కాలంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఓటర్ల సవరణ ప్రక్రియ పై గిద్దలూరు క్యాడర్ ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ ప్రక్రియ ఈనెల 24 వరకు కోసగుతుందని, ప్రతి బూత్ పరిధిలోనూ బూత్ లెవెల్ ఏజెంట్లు చురుగ్గా కదిలి, రెవెన్యూ అధికారులతో కలిసి పనిచేయాలన్నారు. జాబితాలో ఉన్న డబుల్ ఎంట్రీలు (రెండు చోట్ల ఓట్లు ఉండటం), చనిపోయిన వారి ఓట్లు (డెత్ ఓట్లు) గుర్తించి వాటిని తొలగించే విధంగా గట్టి నిఘా ఉంచాలని సూచించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వానికి వస్తున్న ప్రజాదరణను ఓర్వలేక ప్రతిపక్షాలు చేస్తున్న అబద్ధపు ప్రచారాలను, కుట్రలను క్షేత్రస్థాయిలోనే తిప్పికొట్టాలని, ప్రతి వార్డు , గ్రామ స్థాయిలో పార్టీని అజేయమైన శక్తిగా మార్చేందుకు యువత, బలహీన వర్గాల భాగస్వామ్యంతో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మార్తాల సుబ్బారెడ్డి జెడ్పిటిసి సభ్యులు బుడతా మధుసూదన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, పట్టణ ఉపాధ్యక్షుడు పందీటి రజిని బాబు, ప్రధాన కార్యదర్శి బొజ్జా రంగనాథ్, ,యూనిట్ ఇంచార్జ్ లు, బూత్ ఇన్చార్జ్ లు, పట్టణ నాయకులు, కార్యకర్తలు, మండల టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## నీటి సమస్య పరిష్కారానికి కృషి

### నాగిశెట్టి చిన్న మాలకొండయ్య



**సి ఎస్ పురం, పెన్ పవర్ జూలై 15**

గ్రామంలో నెలకొన్న నీటి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు వి బైలు గ్రామ మాజీ సర్పంచ్ ఒంగోలు పార్లమెంటు టిడిపి కార్య నిర్వాహ కార్యదర్శి నాగిశెట్టి చెన్నమ్మ చిన్న మాల కొండయ్య తెలిపారు వర్షాలు లేక నీరు అడగంటి పోవడంతో గ్రామంలో నీటి సమస్య తలెత్తింది గ్రామస్తులు తెలియజేయడంతో వెంటనే జెసిబి సహాయంతో పైప్లైన్ నిర్మాణ పనులు చేపట్టినట్లు ఆయన తెలిపారు నీటి సమస్య ఉన్న ప్రాంతాలను గుర్తించి అక్కడ నీటి సౌకర్యం కల్పించే విధంగా కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు గ్రామ ప్రజలు ఇబ్బందులు పడకుండా నీటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

## దామచర్ల ఆంజనేయులు ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయం

### -మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి




**క్రైమ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు జూలై 15**

మాజీమంత్రి దివంగత దామచర్ల ఆంజనేయులు సాధారణ రైతు కుటుంబంలో పుట్టి రాజకీయాల్లో ఉన్నత స్థాయికి ఎదిగారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. బుధవారం ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెంలో మాజీ మంత్రి దామచర్ల ఆంజనేయులు 97 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి డిఎస్ బీవీ స్వామి, మ్యారిటైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య ఎన్టీఆర్, అంబేద్కర్, దామచర్ల ఆంజనేయులు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ.. దామచర్ల ఆంజనేయులు సాధారణ రైతు కుటుంబంలో పుట్టి రాజకీయాల్లో ఉన్నత స్థాయికి ఎదిగారని పేర్కొన్నారు. నిజాయితీ గల వ్యక్తి వ్యక్తిత్వం, ముక్కుసూటి తత్వం దామచర్ల ఆంజనేయులు సొంతం అని పేర్కొన్నారు. ఆయన ఎమ్మెల్యేగా, మంత్రిగా ఈ ప్రాంత ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయం అని అన్నారు. ఈ ప్రాంతంలో దామచర్ల ఆంజనేయులు చేసిన అభివృద్ధి నేటికీ మన కళ్ళ ముందు కనిపిస్తోందని, కొండపి నియోజకవర్గంలో రోడ్లు, బ్రిడ్జిలు నిర్మించి ప్రజలకు రవాణా సౌకర్యాన్ని సులభతరం చేశారని తెలిపారు. ఈ ప్రాంతంలో దశాబ్దాల తరబడి ఉన్న సమస్యలకు దామచర్ల ఆంజనేయులు పరిష్కారం చూపించారని తెలిపారు. ఈ ప్రాంత ప్రజల గుండెల్లో పెద్దాయనగా దామచర్ల ఆంజనేయులు చిరస్థాయిగా నిలిచిపోయారని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి కొనియాడారు.

## ప్రతి విద్యార్థి జీవన నైపుణ్యాలను పెంపొందించుకోవాలి: వైయస్సార్ కే ప్రసాద్





**తాళ్లూరు జులై 15 పెన్ పవర్**

మండలంలో తూర్పు గంగవరం పిఎంశ్రీ ఎస్జిఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తూర్పు గంగవరం పీఎం ఎస్ హెచ్ ఆర్ ఐ ఎస్ జి ఎం జడ్పీహెచ్ఎస్ ఈస్ట్ గంగవరం నందు వరల్డ్ యూత్ స్కిల్ డే ఘనంగా ప్రపంచ యూత్ స్కిల్ డే. నిర్వహించడం జరిగింది పాఠశాలలోని ఒకేషనల్ ట్రైలర్ యరగోర్ల అంజిబాబు మరియు సిహెచ్ దావీదుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా బ్యాంకింగ్ మరియు హెల్త్ కేర్ రంగ విద్యార్థులకు క్విజ్ , డ్రాయింగ్, రోల్ ప్లే, మై ట్రేడ్ మై డ్రీమ్ మరియు ఇతర కాంపిటీషన్స్ నిర్వహించి అనంతరం విజేతలకు సర్టిఫికెట్ తో కూడిన బహుమతులు అందరు చేశారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైయస్సార్ కే ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవన నైపుణ్యాలను కలిగి ఉండాలని నైపుణ్యాలతో కూడిన ఎడ్యుకేషన్ తో మాత్రమే జీవిత లక్ష్యాలు చేసుకోగలరని తెలియజేశారు ప్రస్తుత రోజుల్లో ప్రతి విద్యార్థి భవితవ్యం నైపుణ్యాల మీద ఆధారపడి ఉందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు పవన్ కుమార్ వై .శ్రీనివాస్ రెడ్డి , జి శ్రీనివాస్ రెడ్డి , మేరీ మాధవి, శ్రీదేవి ,ఆరోగ్యమ్మ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ కరాటే ఎంపికలో పొదిలి విద్యార్థుల ప్రతిభ



**పొదిలి, పెన్ పవర్, జూలై 15**

జాతీయ కరాటే సెలక్షన్స్ లో పొదిలి విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. ఆయా పోటీల్లో స్థానిక మాంటిసోరి పాఠశాల విద్యార్థులు కరాటే నైపుణ్యంతో అద్భుత ప్రతిభ చాటారు. అలాగే వదిలేసి చెందిన విద్యార్థులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి రెండు కాంక్ష పథకాలను కూడా కైవసం చేసుకున్నారు. ఈ క్రీడా పోటీలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన క్రీడా సంస్థల చైర్మన్ రవి నాయుడు విజేతలకు బహుమతులు అందజేశారు. అలాగే మాంటిసోరి స్కూల్ కి చెందిన విద్యార్థినిలు లిషిత, అన్షుల్ లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్, కరాటే మాస్టర్ వేణు పాఠశాల అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గిద్దలూరులో ప్రయివేట్ స్కూల్ బస్‌లను తనిఖీ డీఎస్పీ నాగరాజు

**గిద్దలూరు పెన్ పవర్ జులై 15**



గిద్దలూరులోని ప్రయివేట్ స్కూల్ బస్ ల తనిఖీ ల్లో భాగంగా విద్యార్థుల భద్రతే ప్రధాన లక్ష్యమని, పాఠశాల యాజమాన్యాలు రోడ్డు భద్రతా నిబంధనలు, భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని డీఎస్పీ యు. నాగరాజు హెచ్చరించారు. మార్కాపురం జిల్లా గిద్దలూరు పట్టణంలోని ప్రైవేట్ స్కూల్ బస్సులను మార్కాపురం డీఎస్పీ యు. నాగరాజు తనిఖీ చేశారు. బస్సుల ఫిట్‌నెస్, ఫైర్ సేఫ్టీ పరికరాలు, ఎమర్జెన్సీ ఎగ్జిట్, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, స్పీడ్ గవర్నర్, సీసీ కెమెరాలు, జీపీఎస్ వ్యవస్థలు, డ్రైవర్ల లైసెన్సులు, సంబంధిత పత్రాలను పరిశీలించారు. మార్కాపురం డివిజన్ పరిధిలో మొత్తం 314 స్కూల్ బస్సులు ఉండగా, వాటిలో 280కు పైగా బస్సులను ఇప్పటికే తనిఖీ చేసినట్లు అలాగే లోపాలు ఉన్న వాహనాలకు సుమారు రూ.1 లక్ష వరకు జరిమానాలు విధించినట్లు డీఎస్పీ తెలిపారు. గిద్దలూరులో 32 బస్సులను తనిఖీ చేశామని తెలిపారు.

## కోడి పందేలపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి

### – 17 మంది అదుపులోకి,

### మూడు కోళ్లు, 16 సెల్ ఫోన్లు స్వాధీనం



**క్రైమ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు జూలై 15**

ప్రకాశం జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు, ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్ సిఐ కమలాకర్ ఆధ్వర్యంలో ఎస్సై చెంచయ్య, ఏ ఎస్ ఐ షేక్ మహబూబ్ బాషా, సిబ్బంది దాడులు నిర్వహించారు. కోడి పందేల అక్రమ నిర్వహణపై ఒంగోలు టాస్క్ ఫోర్స్ పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. ఒంగోలు రూరల్ మండల పోలీస్ స్టేషన్ పరిధిలో మద్దిరాలపాడు గ్రామ పొలాల్లో మధ్య నిర్వహించిన దాడిలో కోడి పందేలు నిర్వహిస్తున్న 17 మంది వ్యక్తులను పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద నుంచి 3 కోళ్ళు 16 సెల్ ఫోన్లు 3 మోటర్ సైకిల్స్, రూ50,300/- లు నగదును స్వాధీనం చేసుకున్నారు. చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు కొనసాగుతాయని, ప్రజలు ఇటువంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం అందించాలని పోలీసులు సూచించారు. వారిని తదుపరి చర్యల నిమిత్తం ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్ లో అప్పగించడం జరిగిందని ఎస్సై చెంచయ్య తెలిపారు.

# సింగరకొండ పాలెంలో ఘనంగా 'స్వచ్ఛ పథం'

## తడి, పొడి చెత్త విభజనపై ప్రజలకు అవగాహన





**అద్దంకి, ఆర్.సి(పెన్ పవర్) జూలై 15:**

ప్రకాశం జిల్లా, అద్దంకి మండలం, సింగరకొండ పాలెం గ్రామ పంచాయతీ పరిధిలో బుధవారం 'స్వచ్ఛ పథం' కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజనల్ అభివృద్ధి అధికారిణి పి. ఉమాదేవి పాల్గొని పారిశుధ్య నిర్వహణ తీరును పర్యవేక్షించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రధాన రహదారికి ఇరువైపులా పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించారు. పారిశుద్ధ్య కార్మికులతో కలిసి అధికారులు స్వయంగా రహదారులను శుభ్రపరిచి ఆదర్శంగా నిలిచారు.

**పారిశుద్ధ్యంపై అవగాహన ర్యాలీ..**

ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంపొందించేందుకు గ్రామంలో భారీగా 'స్వచ్ఛ పథం ర్యాలీ' నిర్వహించారు. తడి చెత్త, పొడి చెత్తను విధిగా వేరు చేయాలని, ఇంటికొక బుట్ట మరియు సంచి విధానం ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు. ప్రతిరోజూ చెత్తను వేరుచేసి పారిశుద్ధ్య సిబ్బందికి అందజేయాలని సూచించారు. 'స్వచ్ఛ రథం' కార్యక్రమం కింద ఇంట్లోని పొడి చెత్తను సంబంధిత వాహనానికి అందించి, దానికి బదులుగా నిత్యావసర వస్తువులు పొందవచ్చని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్వచ్ఛ రథం వాహనాన్ని అధికారులు తనిఖీ చేశారు.

**మన గ్రామం – మన బాధ్యత..**

పరిశుభ్రమైన గ్రామమే ఆరోగ్యకరమైన సమాజానికి పునాది అని, 'మన గ్రామం – మన బాధ్యత' అనే భావనతో ప్రతి ఒక్కరూ పరిసరాల శుభ్రతకు సహకరించాలని అధికారులు పిలుపునిచ్చారు. ప్రతి ఇంటి నుంచే స్వచ్ఛత ప్రారంభమైతే ఆదర్శ గ్రామంగా మారుతుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి బి. వరూధిని, ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారులు పి. మస్తాన్ శ్రీధర్, బి. సునీత, పంచాయతీ అభివృద్ధి అధికారి, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## కరువు పరిస్థితిని సమర్థవంతంగా ఎదుర్కోవాలి ఆర్ సి ఇంచార్జి



**యర్రగొండపాలెం పెన్ పవర్ జులై 15**

ఎల్ ని ఓ ప్రభావం వల్ల కరువు పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని, రైతులు రాబోయే సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా వుండాలని, నీటి ఏద్దడిని తట్టుకునే అపరాలు తృణ ధాన్యలు సాగుచేయాలనీ మండల వ్యవసాయ అధికారి కే నీరజ సూచించారు. బుధవారం రోజు పొలం పిలుస్తుంది కార్యక్రమం వ్యవసాయ శాఖ మరియు అనుబంధ శాఖల అధికారులు మండలంలోని గంగపాలెం, నర్సాయపాలెం గ్రామాలలో గ్రామసభలు నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి కే నీరజ మాట్లాడుతూ గ్రామాలలో సాగుచేసిన పంటల వివరాల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతులు మిరప, మొక్క జొన్న సాగు తగ్గించుకోవాలని తెలిపారు.. ప్రతి రైతు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని .రైతులకు కావలసిన యూరియా మరియు డిఏపి ఎరువులను రైతు సేవ కేంద్రాల ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు. యూరియా కొరత రాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు .అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రతినిధి శరత్ మాట్లాడుతూ,వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం గురించి రైతులకు వివరించారు.పంట సాగు చేసే ప్రతి రైతు తప్పనిసరిగా పంటల భీమా చేపించుకోవాల్సిందిగా కోరారు. వాతావరణ ఆధారిత పంటల భీమా పథకం కింద పంట కు ఎకరాకు 2100/-రూపాయలు ప్రీమియం చెల్లించవలసి ఉంటుంది. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకంలో మిరప పంటకు ఎకరానికి 2700/- రూపాయలు, మినుము పంటకు ఎకరాకు 200/- రూపాయలు చెల్లించవలసి ఉంటుందని,ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద ప్రీమియం చెల్లించవలసిన చివరి తేదీ జూలై 31 అని తెలియజేశారు. అని తెలియజేశారు. రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధి ఆంజనేయులు మాట్లాడుతూ,ఇప్పటి నుండి 10 సంవత్సరాలు ఎర్రగొండపాలెం లోని అన్ని గ్రామాలలో తమ సంస్థ ద్వారా రైతులకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం,వారికి కావలసిన ఇన్పుట్స్ అందిస్తామని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ వ్యవసాయ సహాయకులు రైతులు పాల్గొన్నారు.

## ఆంధ్ర ప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం పత్రకార్ సమ్మాన్ పెన్షన్ పథకం అమలు చెయ్యాలి

### వెటరన్ జర్నలిస్ట్ పెట్లూరి వేంకటేశ్వర రావు విన్నపము.



**పెన్ పవర్ సింగరాయకొండ, జరుగుమల్లి జులై 15**

ప్రజాస్వామ్య పరిరక్షణ సామాజిక బాధ్యత లో ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తున్న వృత్తి జర్నలిస్ట్ సంక్షేమం దృష్టిలో పెట్టుకుని పొరుగు రాష్ట్రాల తరహాలో ఆంధ్రప్రదేశ లో కూడా పత్రకార్ సమ్మాన్ పెన్షన్ పథకం అమలు చేయాలని వెటరన్ జర్నలిస్ట్ పెట్లూరి వేంకటేశ్వర రావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గత మూడు దశాబ్దాలకు పైగా మీడియా రంగం లో సేవలు అందిస్తున్న సీనియర్ జర్నలిస్ట్ లను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ప్రత్యేకంగా సమాచార శాఖ కమీషనర్ పరిధిలో అక్రెడిటేషన్ లను ప్రత్యేకంగా మంజూరు చేసి తగిన గౌరవం ఇచ్చింది. ఇంత కాలం చాలీ చాలని జీత భాత్యాలతో సతమతం అవుతున్న కుటుంబాల సంక్షేమానికి అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. వృత్తి జర్నలిస్ట్ లు గా మూడు దశాబ్దాలుగా సేవలు అందిస్తున్న సీనియర్ జర్నలిస్ట్ ల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడం కూడా ప్రభుత్వ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. దేశంలో ని అనేక రాష్ట్రాలలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు విశ్రాంత వృత్తి జర్నలిస్ట్ లు వారి కుటుంబాల సంక్షేమం, అభివృద్ధి దృష్టిలోపెట్టుకుని. పొరుగు రాష్ట్రాల్లో మాదిరిగానే ఆంధ్ర ప్రదేశ్ లో.ప్రభుత్వం పత్రకార్ సమ్మాన్ పెన్షన్ పథకం అమలు చేయాలని సీనియర్ వెటరన్ పత్రకార్ సమ్మాన్ సింగ్ ప్రభుత్వాన్ని కోరారు. పొరుగు రాష్ట్రాల్లో విశ్రాంత, వెటరన్ జర్నలిస్ట్ లకు మధ్య ప్రదేశ్ 20 వేలు, బీహార్ 6 వేలు నుండి పెంచిన 15 వేలు, రాజస్థాన్ 15 వేలు, తమిళనాడు 12 వేలు,పంజాబ్ 12 వేలు,కేరళ 11వేలు,కర్ణాటక 20 వేలు,హర్యానా, ఛత్తీస్ గడ్,గోవా,త్రిపుర,అస్సాం, రాష్ట్రాల్లో 10 వేల వంతున పత్రకార్ సమ్మాన్ పెన్షన్ పథకం కింద అమలు చేస్తున్న తరహాలో ఆంధ్ర ప్రదేశ్ లో ఎన్ డి ఎ కూటమి ప్రభుత్వం కూడా చర్యలు తీసుకోవాలని పెట్లూరి కోరారు.

# విద్యార్థులకు విద్యాసామాగ్రి అందజేసిన మన్నేపల్లి శ్రీనివాసులు

**సి ఎస్ పురం, పెన్ పవర్ జూలై 15**

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రోత్సాహం అందించాలనే ఉద్దేశంతో మండల కేంద్రంలోని సి. ఎస్. పురం మెయిన్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం విద్యా సామగ్రిని మండల టీడీపీ సీనియర్ నాయకులు మన్నేపల్లి శ్రీనివాసులు కుమారుడు కార్తీక్ ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి. హెచ్. చెన్నకేశవులు సమక్షంలో మండల విద్యాశాఖాధికారి జె. ప్రసాదరావు చేతుల మీదుగా 67 మంది విద్యార్థులకు నోట్ బుక్స్, కాపీ రైటింగ్ పుస్తకాలు, పలకలు, పెన్నులు, పెన్సిళ్లు, ఇతర విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మన్నేపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ విద్య ద్వారానే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని, పేద మరియు గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు కూడా ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించారని కొనియాడారు తల్లికి వందనం ద్వారా ప్రభుత్వం ప్రతి విద్యార్థికి 15 వేల రూపాయలు త్వరలో జమ చేస్తుందని తెలిపారు పాఠశాల అభివృద్ధికి తన వంతు



సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు మండల విద్యాశాఖాధికారి జె ప్రసాదరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని, ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థిని తమ సొంత పిల్లలుగా భావించి బోధన అందిస్తున్నారని కొనియాడారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులను చేర్పించడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని ప్రశంసించారు పాఠశాలకు ఉచితంగా వాటర్ ఫ్రిజ్ ఇస్తామని హామీ ఇచ్చారు



ప్రధానోపాధ్యాయులు చెన్నకేశవులు మరియు పాఠశాల సిబ్బంది విద్యార్థుల కోసం ముందుకు వచ్చి విద్యా సామాగ్రిని అందించిన మన్నేపల్లి శ్రీనివాసులు ను శాలువా తో సత్కరించి అభినందించారు ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ప్రెసిడెంట్ పాములపాటి నరసయ్య, మాజీ మండల టిడిపి అధ్యక్షులు గ్రంధి హేమ సుందరం, రేనాటి వెంకటేశ్వర్లు, బోయిన మాలకొండ రాయుడు, సిఆర్పి సతీష్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ బ్యాంకు ద్వారా రైతులకు లోన్లు - డైరెక్టర్ చెన్నుపల్లి సుభాని







**సంతమాగులూరు, పెన్ పవర్, జూన్ 15**

సంతమాగులూరు పిడిసిసి బ్యాంకు ఆధ్వర్యంలో కొమ్మాలపాడు సొసైటీలో రైతులకు లోన్ మేళ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డైరెక్టర్ చేన్నుపల్లి సుభాని మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సొసైటీ పిడిసిసి బ్యాంకు ద్వారా లోన్లు ఇస్తామని తెలిపారు. రైతులందరూ సొసైటీని ఉపయోగించుకోవాలని, సొసైటీలో వస్తున్న ఎరువులను తక్కువ ధరకే సబ్సిడీ ద్వారా వస్తున్నాయని ఆయన రైతులకు విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభదాయకంగా వ్యవసాయం ఎలా చేయాలో ఆయన రైతులకు వివరించారు. సకాలంలో వ్యవసాయానికి కావలసిన ఎరువులను సొసైటీ ద్వారా అందిపుచ్చుకోవాలని ఆయన మిత్రులకు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొమ్మాలపాడు సొసైటీ చైర్మన్ కోయ నరసింహారావు, పిడిసిసిబి ఏజీఎం శైలజ, బ్యాంకు మేనేజర్ ఉమా, సూపర్వైజర్ శ్రీదేవి, సొసైటీ పరిధిలో ఉన్న కొమ్మాలపాడు, మక్కెనవారిపాలెం గ్రామాల రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకు ఎల్ఓసీ పత్రాలు అందజేసిన మంత్రి గొట్టిపాటి





**సంతమాగులూరు, పేన్ పవర్, జూలై 15**

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ బుధవారం అద్దంకి నియోజకవర్గంలో పర్యటించి సంతమాగులూరు మండలం పుట్టావారిపాలెం క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు ఎల్ఓసీ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి అనుసూచిత జాతి అభ్యుదయ్ యోజన పథకం కింద ఎంపికైన ఓ లబ్ధిదారునికి ఆటోను తన చేతుల మీదుగా అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో మంత్రి ప్రజల నుంచి వినతులు, అర్జీలు స్వీకరించారు. ప్రజల సమస్యలను స్వయంగా విని సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొంటూ, ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ఫిర్యాదులను వేగంగా పరిష్కరించాలని అధికారులకు స్పష్టం చేశారు. అర్జీలపై కాలయాపన చేయకుండా నిర్దిష్ట గడువులో పరిష్కారం చూపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల నాయకులు మక్కెన జగదీష్, వివిధ శాఖల అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అర్హులైన లబ్ధిదారులు పాల్గొన్నారు.

## చింతలబోడులో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం



**పుల్లల చెరువు పెన్ పవర్ జూలై 15**

పుల్లలచెరువు మండలం పుల్లలచెరువు గ్రామంలోని కమ్మవారిపల్లికి పడమర వైపున ఉన్న చింతలబోడు వద్ద గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. మృతుడి వయస్సు సుమారు 50--60 సంవత్సరాలు ఉంటుందని పోలీసులు తెలిపారు. సుమారు ఐదు నుంచి ఆరు రోజుల క్రితం అక్కడికి వచ్చిన అతడు మద్యం మత్తులో చెట్టు కింద పడుకొని, తాగునీరు అందక డీహైడ్రేషన్‌కు గురై మృతి చెందినట్లు ప్రాథమికంగా భావిస్తున్నారు. మృతదేహం కుళ్లిపోయి ఉండటంతో ముఖాన్ని గుర్తుపట్టలేని స్థితిలో ఉంది. గ్రామస్తుల సమాచారంతో గ్రామ రెవెన్యూ అధికారి కేసనపల్లి కోటేశ్వరరావు సంఘటనా స్థలాన్ని పరిశీలించి పోలీసులకు సమాచారం అందించారు. ఆయన ఫిర్యాదు మేరకు పుల్లలచెరువు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## పొగాకు కొనుగోలు కొరకు 1000 కోట్ల రూపాయలు కేటాయించాలి

### రైతు సంఘం ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి జయంతి బాబు డిమాండ్





**పొన్నలూరు పెన్ పవర్ జులై 15**

కందుకూరు 26వ వేలం కేంద్రం పొగాకు రైతుల సమావేశం విప్పగుంట గ్రామంలో ఉన్నం రమణయ్య అనుమోలు సురేష్ ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ప్రకాశం జిల్లా రైతు సంఘం జిల్లా కార్యదర్శి జయంతి బాబు మాట్లాడుతూ పొగాకు రైతుల సమస్యల పరిష్కారం కొరకు అనేక దఫాలుగా అధికారులను సమస్యను పరిష్కారం చేయమని విన్నవించుకున్న ఎప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని పొగాకు వేలం కేంద్రాల వద్ద నిరసనలు గుంటూరు పొగాకు బోర్డు ఈడి ఆఫీస్ కి రాయబారాలు జిల్లా కేంద్రం కేంద్రంలో ట్రాక్టర్ ర్యాలీ కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాలు జరిగిన ఇప్పటికీ కూడా పొగాకు రైతుల సమస్యను ప్రభుత్వం పరిష్కారం చేయలేదని అన్నారు భవిష్యత్తులో రైతులందరూ ఐక్యంగా పొగాకు గిట్టుబాటు ధర వచ్చేవరకు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో 26వ పొగాకు వేలం కేంద్రం పరిధిలో ఉన్న గ్రామాల రైతులు బోర్డు కమిటీ సభ్యులు ఎస్ఏ గౌస్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం అధ్యక్షులుగా సయ్యద్ ఇమాంస



**పొదిలి, పెన్ పవర్, జూలై 16**

జిల్లా గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం అధ్యక్షులుగా పొదిలికి చెందిన డాక్టర్ సయ్యద్ ఇమాంస ఎన్నికయ్యారు. బుధవారం నాడు జిల్లా కేంద్రమైన ఒంగోలులో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అలాగే జిల్లా గ్రామీణ వైద్యుల సంఘం ప్రధాన కార్యదర్శి గా చంద్రశేఖర్ ఎన్నికయ్యారు. అనంతరం జరిగిన సమావేశంలో వైద్యుల సంఘం బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ వైద్యుల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు అధికారులకు సాయిబాబా సేవా సంఘం ఆహ్వానం





**పొదిలి, పెన్ పవర్, జూలై 16**

పొదిలి పోలీసు అధికారులకు షిరిడి సాయిబాబా సేవా సంఘం ఆహ్వానం పలికింది. ఈనెల 29న గురు పౌర్ణమి మహోత్సవం సందర్భంగా ఆయా కార్యక్రమాల్లో పాల్గొనవలసిందిగా పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజేష్ , ఎస్ ఐ ఎస్., రాజేష్ లను ఆ సంఘం సభ్యులు బుధవారం నాడు కలసి ఆహ్వాన పత్రికను అందజేశారు. అలాగే తాము తాము నిర్వహించనున్న గురు పౌర్ణమి కార్యక్రమానికి అవసరమైన భద్రత ఏర్పాట్లు కూడా చేయాల్సిందిగా వారు సిఐ, ఎస్సైలను కోరారు. ముందుగా ఆయా అధికారులను శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు కలువ సత్యనారాయణ, సోమిశెట్టి చిరంజీవి, యదాల వెంకటేశ్వర్లు, అన్న సత్ర ప్రెసిడెంట్ సోమిశెట్టి శ్రీనివాసులు, కార్యదర్శి సామి రాజా తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ పై సమీక్ష సమావేశం



### సమావేశంలో మాట్లాడుతున్న పీవీ శివారెడ్డి

**దొనకొండ జులై 15 పెన్ పవర్**

మండల కేంద్రంలో నీ స్థానిక విరాట్ నగర్ లో గల శ్రీ ఆనంద ఆశ్రమంలో ఎస్ఐఆర్ సమీక్ష సమావేశం సమావేశం దర్శి నియోజకవర్గ బిఎల్ఏ 1 కూకట్ల నాగేశ్వరావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ జిల్లా అధ్యక్షులు ఎస్ఐఆర్ సమీక్ష నియోజకవర్గ పరిశీలకులు పివి శివారెడ్డి మాట్లాడుతూ దొనకొండ మండలంలోని 47 భూతులకు సంబంధించిన బిఎల్ఎ 2లకు వారి బూతుల పరిధిలో ఉన్నటువంటి బిఎల్ఓ అధికారులతో కలిసి ఓటు కార్యక్రమాన్ని సమీక్ష చేయాలని, ప్రతి ఇంట్లో డబల్ ఎంట్రీ ఓటు ఉన్న, చేర్పులకు సంబంధించిన ఓటు ఉన్న, చనిపోయిన వారి ఓటు ఉన్న వాటిని బి ఎల్ వో అధికారికి తెలియజేయాలని, భారతీయ జనతా పార్టీ తరఫున స్థానిక సంస్థల్లో పోటీ చేయాలన్న గ్రామస్థాయిలో బిఎల్ఓ2 సమర్థవంతంగా పనిచేస్తేనే అవకాశం ఉంటుందని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు దండు శ్రీనివాసరావు దొనకొండ మండల ఓబీసీ అధ్యక్షులుగా కందుకూరి నందం రాజును, మండల ప్రధాన కార్యదర్శిగా రాచగొర్ల రామకృష్ణను, నియమించడం జరిగింది, ఈ కార్యక్రమంలో శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ మాదపాకుల శ్రీనివాసులు, పార్టీ సీనియర్ నాయకులు అంకిరెడ్డి, ఎస్ఐఆర్ జిల్లా కో కన్వీనర్ బత్తుల శ్రీనివాసరావు, జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు రోడ్డ వెంకట్రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు పోతురాజు వెంకట్రామయ్య, పిచ్చిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాచగొర్ల రామకృష్ణ, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గొట్లగట్టు,చినమనగుండంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

**కొనకనమిట్ల, పెన్ పవర్, జూలై 15**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "పొలం పిలుస్తుంది" కార్యక్రమంలో భాగంగా మండలంలోని చిన్నమనగుండం,గొట్లగట్టు గ్రామాల్లో బుధవారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు పంట నమోదు,ఎరువుల వినియోగం,ఆధునిక సాంకేతిక సేవలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి కే.ప్రకాష్ రావు మాట్లాడుతూ ప్రతి రైతు తప్పనిసరిగా ఈ-క్రాప్ (పంట నమోదు) చేయించుకోవాలని సూచించారు. పంట నమోదు ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు,సబ్సిడీలు,పంట బీమా,ప్రకృతి వైపరీత్యాల సమయంలో అందించే పరిహారం వంటి ప్రయోజనాలు సకాలంలో పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. అదేవిధంగా ఏపీ ఐఎంఎస్ యాప్ ద్వారా ఎరువుల సరఫరా జరుగుతున్నందున ప్రతి రైతు తమ మొబైల్‌లో ఈ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాలని సూచించారు. రైతు పొలానికి సంబంధించిన వివరాలు,పంటల వారీగా ఎకరానికి అవసరమైన ఎరువుల మోతాదు లభించే ఎరువుల బస్తాల వివరాలు పంటలకు వచ్చే పురుగులు, తెగుళ్లనివారణకు ఉపయోగించాల్సిన మందులు ఇతర వ్యవసాయ సాంకేతిక సూచనలు ఈ యాప్‌లో అందుబాటులో ఉంటాయని



వివరించారు. ఆధునిక సాంకేతికతను వినియోగించుకోవడం ద్వారా రైతులు మెరుగైన దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. అనంతరం పశుసంవర్ధక శాఖ వైద్యాధికారి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ పశువుల మేత కొరత నివారణకు గడ్డి జొన్న విత్తనాలను సబ్సిడీపై అందిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల రైతులు ఆధార్ కార్డు,పాస్‌బుక్‌తో సమీప పశువైద్యశాలను సంప్రదించి విత్తనాలను పొందాలని సూచించారు. గ్రామ రైతులు పాల్గొని పంటల సాగు,ఎరువుల వినియోగం,పశుసంవర్ధక సేవలకు సంబంధించిన పలు సందేహాలను అధికారులను అడిగి నివృత్తి చేసుకున్నారు. సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి విక్రమ్,సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా దామచర్ల ఆంజనేయులు జయంతి వేడుకలు

**పొన్నలూరు పెన్ పవర్ జూలై 15**



స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద బుధవారం మాజీ మంత్రి దామచర్ల ఆంజనేయులు 97వ జయంతి వేడుకలు మండల టిడిపి అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ దామచర్ల ఆంజనేయులు, మండవ పుల్లయ్య విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం కేక్ కట్ చేశారు. సాంబశివరావు మాట్లాడుతూ రాష్ట్ర మార్కెటింగ్ దేవాలయ శాఖ మంత్రి గా పనిచేసిన ఆయన రైతుల అభ్యున్నతికి ఆలయాల పవిత్రత కోసం కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు కర్ణ కోటిరెడ్డి, మండవ ప్రసాద్, పల్లపోతు ప్రసాద్, గుమ్మల్ల వెంకట్రావు, మండవ మురళీమోహన్, గట్టేబోయిన మల్లికార్జున, మోరు బోయిన మాల్యాద్రి, మన్నెం మల్లికార్జున రావు, దాసరి కృష్ణారావు, ఎర్ర నరేంద్ర, ఉన్నం శ్రీనివాసరావు, పల్లపోతు రమేష్ బాబు అనుమోలు సుధాకర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## టిటిడి చైర్మన్ ను కలిసిన మండవ

**కల్చరల్ రిపోర్టర్, పెన్ పవర్ ఒంగోలు జూలై 15**

తిరుమల తిరుపతి దేవస్థానం చైర్ పర్సన్ బి.ఆర్.నాయుడు ని తిరుమల లో ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం అధ్యక్షులు, ప్రముఖ వ్యాపారవేత్త, మండవ మురళీకృష్ణ కుటుంబ సమేతంగా మర్యాదపూర్వకంగా కలిశారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో తీసుకువస్తున్న సంస్కరణలపై.. భక్తులకు అందిస్తున్న సేవలపై టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడుని మురళీకృష్ణ అభినందనలు తెలియజేశారు.



## ఎస్సై వెంకటేశ్వరరెడ్డిని కలిసిన షేక్ బుజ్జి, గోను చంద్రశేఖర్ రెడ్డి

**సి.ఎస్.పురం,పెన్ పవర్ జూలై 15**



మండలంలోని కోవిలంపాడు గ్రామానికి చెందిన షేక్ బుజ్జి, గోను చంద్రశేఖర్ రెడ్డి బుధవారం మండల కేంద్రంలోని సి ఎస్ పురం పోలీస్ స్టేషన్ నందు ఎస్సై వెంకటేశ్వరరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించి అభినందనలు తెలిపారు.

## 7 గురు మందుబాబులకు జరిమానా.. ఒకరికి 5 రోజులు జైలు శిక్ష - సిఐ హజరతయ్య

**క్రైమ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు జూలై 15**

విజిబుల్ పోలీసింగ్ .. వాహన తనిఖీలలో భాగంగా బుధవారం ఒంగోలు ట్రాఫిక్ పోలీస్ వారు చెక్ చేస్తుండగా మద్యం సేవించి వాహనం నడుపుతున్న 8 మంది పట్టుబడ్డారని ట్రాఫిక్ సీఐ సి.హెచ్ హజరతయ్య తెలిపారు. 8 మంది వాహన చోదకులు ను కోర్టు లో హాజరు పరచగా 7 గురికి ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున రూ.70 వేలు జరిమానా విధించారని తెలిపారు. ఒకరికి 5 రోజులు జైలు శిక్ష విధించారని సిఐ హజరతయ్య తెలిపారు. వాహన చోదకులు ఎవరు మద్యం సేవించి వాహనం నడపరాదని మోటారు వెహికల్ నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యం చేరుకోవాలని ఆయన తెలిపారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com